

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in








EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:107 SATURDAY ,SEPTEMBER 26,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :107 శనివారం, సెప్టెంబర్ 26, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# దసరా నాటికి కాంగ్రెస్ నామినేటెడ్ పదవుల భర్తీ



## ఒకేసారి వేలాది మందికి అవకాశం

**తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ:** వాయిదాల పర్వంతో కేడర్‌లో పెరుగుతున్న అసంతృప్తి ఒకేసారి రెండు నుంచి మూడు వేల మందికి పదవుల ప్రకటనకు అధిష్ఠానం కసరత్తు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ముందడుగు పడకపోవడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిరంతరం పార్టీ కోసం శ్రమించిన కేడర్ నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తోంది. ఈ క్రమంలో నిరంతరం వాయిదాలు పడుతుండటంతో నాయకులు మరియు కార్యకర్తల్లో నిరాశ పెరుగుతోంది. అయితే ఈ అసంతృప్తికి తెరదించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మర కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. దసరా పండుగ కానుకగా భారీ ప్రకటన పార్టీ కోసం కష్టపడిన నాయకులకు పండుగ వేళ శుభవార్త అందించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందులో భాగంగా రాబోయే దసరా నాటికి 2లో



# కొంటే ట్యాక్స్... తింటే ట్యాక్స్...!

**వసూళ్లతో జనానికి చుక్కలు.. ప్రభుత్వ ఖజానాకు మెండుగా డబ్బులు**

- అడుగడుగునా జీఎస్టీ, పెరిగిన డిజిటల్ లావాదేవీలు
- ఆదాయం తక్కువ.. పన్నుల భారం ఎక్కువ
- ప్రభుత్వాలు పునరాలోచించాల్సిన తరుణం

**తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ :** సామాన్య, మధ్యతరగతి ప్రజలపై రోజురోజుకూ పన్నుల భారం విపరీతంగా పెరిగిపోతోంది. ఉదయం లేచిన క్షణం నుంచి రాత్రి పడుకునే వరకు నిత్య జీవితంలో సామాన్యుడు ఏదో ఒక రూపంలో పన్ను 2లో



## సీఎం రేవంత్ రెడ్డికి ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ అవార్డు

- కేరళలోని నీలంబూరులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు
- తెలంగాణలో సంక్షేమ పథకాలకు గుర్తింపుగా ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వెల్లడి
- మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే నిజమైన నివాళి అని పేర్కొన్న రేవంత్
- కేంద్ర ప్రభుత్వంపై ఓట్లు, పార్టీలు, నిధుల దొంగతనం అంటూ తీవ్ర విమర్శలు

2

# విద్యార్థుల ఫీజులు ఖాతాల్లో వేస్తున్నారా? లేదా?

- తరగతి గదులకు టేపులు పట్టి కొలతలు!
- పలు కళాశాలల్లో లోపాలు గుర్తింపు

ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో విజిలెన్స్ విచారణ.. తనిఖీల్లో వెలుగుచూస్తున్న తీవ్ర లోపాలు.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** రాష్ట్రంలోని అనుబంధ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల వినియోగం, విద్యా ప్రమాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తీవ్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల పరిధిలోని పలు కళాశాలలకు నేరుగా వెళ్తున్న అధికారులు, యాజమాన్యాల నుంచి కీలక వివరాలను లిఖితపూర్వకంగా సేకరిస్తున్నారు. విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తున్నారా? గత మూడేళ్లలో బీటెక్ పూర్తి చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలయ్యాక, మిగతా2లో



## నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారేమో అమిత్ షా రాజీనామా చేయాలి.!

**కేంద్రంపై వాంగ్‌చుక్ ఆరోపణలు**

**తెలంగాణ పత్రిక హైదరాబాద్ :** తనను ఎన్‌కౌటర్ చేస్తారేమోనని కేంద్రం పై వాంగ్‌చుక్ అనుమానం – కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడు తున్నందుకు తనను ఎన్‌కౌంటర్‌లో హతమార్చే అవకాశం ఉందంటూ ఆయన గురువారం తీవ్ర అనుమానం వ్యక్తం చేశారు. తనను హతమారుస్తామంటూ బెదిరింపులు అనేక వచ్చాయని తెలిపారు. అయితే దేశాన్ని మేల్కొలిపే క్రమంలో ఎదురయ్యే ఎలాంటి పర్యవసానాల కైనా తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ మేరకు లేహ్ మిగతా2లో

## స్ట్రాంగ్ రూమ్‌లో నకిలీ కిరీటం



**55 సవర్ల స్వామివారి ఆభరణం ఏమైంది?**

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో తీవ్ర సంచలనం చోటుచేసుకుంది. ఆలయ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన అసలైన బంగారు కిరీటం మాయమై, దాని స్థానంలో నకిలీ కిరీటం ప్రత్యక్షం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. 2012 వ సంవత్సరంలో తమిళనాడుకు చెందిన భక్తులు శబరిమల అయ్యప్ప స్వామికి 55.72 సవర్ల బరువున్న బంగారు కిరీటాన్ని మిగతా2లో

## బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు ప్రియాంక గాంధీ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి ప్రియాంక గాంధీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వివాదం చెలరేగిన నేపథ్యంలో, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్ చేపట్టి దేశంలో 13 మిగతా2లో

## రష్యా ఎన్నికల్లో పుతిన్ రికార్డు విక్టరీ 450 స్థానాలకుగాను 349 స్థానాలు కైవసం



2

**మాస్కోలో డ్రోన్ దాడుల కారణంగా ముగ్గురు మృతి, 38 మందికి గాయాలు**

పదేళ్లలో తొలిసారిగా 60 శాతానికి పైగా పోలింగ్ నమోదు ఎన్నికల వేళ రష్యాపై 1110 డ్రోన్లతో విరుచుకుపడ్డ ఉక్రెయిన్ రష్యా పార్లమెంటరీ ఎన్నికల తుది ఫలితాలు వెలువడ్డాయి.



## LPG వినియోగదారులకు ఈ-కేవైసీ అలర్ట్ ఈ నెలాఖరు వరకే గడువు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఈకేవైసీని సెప్టెంబర్ 30లోపు చేసుకోవాలని కేంద్రం స్పష్టం చేసింది. లేదంటే అక్టోబర్ 1 నుంచి 14.2 కిలోల సబ్సీడీ గ్యాస్ సిలిండర్ల సరఫరా ఉండదని చెబుతోంది. బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ లబ్ధిదారులు పూర్తి చేయాలిఎల్పీజీ వినియోగదారుల ఈ-కేవైసీ నమోదు ప్రక్రియకు ఈ నెలాఖరు వరకే గడువు ఉండగా హైదరాబాద్ మహానగరం పరిధిలో 2లో

## మనిషిని ఏఐ శాసిస్తుందా..?




ఐక్యరాజ్యసమితిలో టెక్ సీఈఓల తీవ్ర ఆందోళన.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ప్రపంచానికి ముప్పు..!

**మనిషి వర్సెస్ ఏఐ.. భవిష్యత్తులో మనుగడ సాధ్యమేనా?**

**గ్లోబల్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ తక్షణ అవసరం**

**తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం:** కృత్రిమ మేధస్సు అలియాస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ అత్యంత శక్తివంతంగా మారుతుండటంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మానవ మేధస్సుకు సవాలు విసురుతూ, సమాజ విధివిధానాలను శాసించే స్థాయికి ఏఐ ఎదుగుతుండటంపై అగ్రరాజ్యాల ప్రతినిధులు, ప్రముఖ టెక్ 12లో



## యాదగిరిగుట్టలో తిరుమల తరహా 'డోనర్ ప్రివిలేజ్ పాలసీ' దాతల సహకారానికి తొలి ప్రాధాన్యం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో దాతలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిం చారు. ఆలయ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చడంలో దాతల భాగస్వామ్యాన్ని పెంచడం కోసం 'డోన ర్ సెల్'ను ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ మిగతా2లో

# దసరా నాటికి కాంగ్రెస్ నామినేటెడ్ పదవుల భర్తీ

అందులో భాగంగా రాబోయే దసరా నాటికి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం.




**ఒకేసారి వేలాది మందికి అవకాశం**

విడతల వారీగా భర్తీ చేయడం వల్ల మళ్ళీ అసంతృప్తులు వ్యక్తమయ్యే అవకాశం ఉండటంతో ఒకేసారి పెద్ద ఎత్తున పదవులను ప్రకటించాలని కాంగ్రెస్ పెద్దలు వ్యూహం రచిస్తున్నారు. ఒకేసారి దాదాపు రెండు వేల నుంచి మూడు వేల మంది పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు వివిధ కార్పొరేషన్లు మరియు కమిటీల్లో అవకాశాలు కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పదవుల్లో ఉన్న 37 కార్పొరేషన్ చైర్మన్లలో కేవలం ఐదుగురికి మాత్రమే రెన్యువల్ లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. మిగిలిన స్థానాల్లో కొత్త వారికి మరియు కష్టపడిన కేడర్‌కు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం.

# సీఎం రేవంత్ రెడ్డికి ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ అవార్డు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం-2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతులు, బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు అసలైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# విద్యార్థుల ఫీజులు ఖాతాల్లో వేస్తున్నారా? లేదా?

జేఎన్?టీయూ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల పరిధిలోని పలు కళాశాలలకు నేరుగా వెళ్తున్న అధికారులు, యాజమాన్యాల నుంచి కీలక వివరాలను లిఖితపూర్వకంగా సేకరిస్తున్నారు. విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తున్నారా? గత మూడేళ్లలో బీటెక్ పూర్తి చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్?మెంట్ నిధులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్?మెంట్ నిధులు విడుదలయ్యాక, ఆ మొత్తాన్ని కళాశాలలు విద్యార్థుల ఖాతాల్లో సరిగ్గా జమ చేస్తున్నాయా? లేదా? అనే కోణంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. విద్యార్థుల వద్ద నుంచి ముందే ఫీజులు వసూలు చేసి, ఆ తర్వాత ప్రభుత్వం ఇచ్చే నిధులను వారికి తిరిగి ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారా అనే అంశంపై ఆరా తీస్తున్నారు.

**తరగతి గదులకు టేప్?లు పట్టి కొలతలు!**

కేవలం నిధులే కాకుండా, ఏఐసీటీఈ ప్రమాణాల ప్రకారం కళాశాలల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని అధికారులు తనిఖీ చేస్తున్నారు. తరగతి గదుల పొడవు, వెడల్పులను టేప్‌లతో కొలుస్తూ భవనాల విస్తీర్ణాన్ని లెక్కగడుతున్నారు. బోధనా ప్రమాణాలు, విద్యార్థులు మరియు ప్రొఫెసర్ల నిష్పత్తిని బేరీజు వేయడానికి జేఎన్?టీయూ ఆచార్యుల సహకారం తీసుకుంటున్నారు. అలాగే గ్రంథాలయాల్లోని పుస్తకాలు, కంప్యూటర్ ల్యాబ్‌లలో ఉన్న సిస్టమ్‌లు, క్రీడా మైదానాల వివరాలను నమోదు చేసుకుంటున్నారు.

**పలు కళాశాలల్లో లోపాలు గుర్తింపు:**

తనిఖీల్లో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని 12, మేడ్చల్ జిల్లాలోని 9 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలోని రెండు కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్ తరగతి గదులు ఇరుకుగా ఉన్నట్లు తేలింది. ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని గురునాథ్ యూనివర్సిటీతో పాటు పలు విద్యాసంస్థల్లోనూ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. తొలి విడత తనిఖీలు పూర్తయిన తర్వాత పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

# రష్యా ఎన్నికల్లో పుతిన్ రికార్డు విక్టరీ 450 స్థానాలకుగాను 349 స్థానాలు కైవసం

రష్యా పార్లమెంటరీ ఎన్నికల తుది ఫలితాలు వెలువడ్డాయి. ఊహించినట్లుగానే ఈ ఎన్నికల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన 'యునైటెడ్ రష్యా' పార్టీ ఏకపక్ష విజయం సాధించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు కావడంతో వీటిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు పాల్పడినా పోలింగ్ మాత్రం రికార్డు స్థాయిలో నమోదైంది.

**450 స్థానాలకు గాను 349 స్థానాలు కైవసం**

రష్యా దిగువ సభ 'స్టేట్ డూమా' ఎన్నికల్లో క్రెమ్లిన్ ఆధిపత్యం మరోసారి నిరూపితమైంది. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఎన్నికల తుది ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం విడుదల చేసింది. మొత్తం 450 స్థానాలకు గాను పుతిన్ నేతృత్వంలోని 'యునైటెడ్ రష్యా' పార్టీ ఏకంగా 349 స్థానాలను కైవసం చేసుకుని మూడొంతుల మెజారిటీ సాధించింది. ఆ పార్టీకి రికార్డు స్థాయిలో 58 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 11 కోట్లకుపైగా ఓటర్లలో దాదాపు 60 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత పదేళ్లలో రష్యా పార్లమెంటరీ ఎన్నికల్లో ఇంత భారీ పోలింగ్ నమోదు కావడం ఇదే తొలిసారి. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు మూడు రోజుల పాటు ఆఫ్‌లైన్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఆన్‌లైన్ ఓటింగ్‌కు కూడా అవకాశం కల్పించారు. ఈ ఎన్నికల్లో బలమైన ప్రతిపక్షం లేకుండా పుతిన్ ప్రభుత్వం ముందుగానే జాగ్రత్త పడింది. యుద్ధాన్ని బహిరంగంగా విమర్శించిన ఏకైక లిబరల్ పార్టీ 'యాబ్లోకో'ను సుప్రీంకోర్టు గత నెలలోనే ఎన్నికల బరిలో లేకుండా చేసింది. ప్రభుత్వానికి మద్దతు పలికే 'సిస్టమిక్ అపోజిషన్'కు చెందిన పలు చిన్న పార్టీలు 97 స్థానాలు గెలుచుకోగా, మిగిలిన నాలుగు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి యుద్ధం ప్రకటించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం గమనార్హం. మాస్కో ఆక్రమించుకున్న నాలుగు ఉక్రెయిన్ ప్రాంతాలతో పాటు 2014లో విలీనం చేసుకున్న క్రిమియాలోనూ రష్యా పోలింగ్ నిర్వహించింది. దీన్ని ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది. అయినప్పటికీ ఈ ఘనవిజయం తమ విధానాలకు ప్రజల మద్దతుకు నిదర్శనమని అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు.

**మాస్కోలో డ్రోన్ దాడుల కారణంగా ముగ్గురు మృతి, 38 మందికి గాయాలు**

పోలింగ్ సమయంలో రష్యాపై భీకర డ్రోన్ దాడులకు పాల్పడింది. ఆదివారం రాత్రి ఏకంగా 1,110 డ్రోన్లను రష్యా సైన్యం కూల్చివేసింది. రాజధాని మాస్కోపై ఏకంగా 450 డ్రోన్లతో దాడి చేయగా వాటిని గాల్లోనే అడ్డుకున్నట్లు మాస్కో మేయర్ తెలిపారు. మాస్కోపై ఇదే అతిపెద్ద దాడి అని ఆయన పేర్కొన్నారు. డ్రోన్ దాడుల కారణంగా ఒక చమురు శుద్ధి కర్మాగారంతో పాటు ఒక నివాస భవనం దెబ్బతింది. మాస్కో పరిధిలో ముగ్గురు పౌరులు మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఉక్రెయిన్ కాల్పుల కారణంగా ఆరుగురు పోలింగ్ సిబ్బంది మృతి చెందారని, 75 పోలింగ్ కేంద్రాలు ధ్వంసమయ్యాయని రష్యా ఎన్నికల సంఘం వెల్లడించింది.

# LPG వినియోగదారులకు ఈ-కేవైసీ అలర్ట్ ఈ నెలాఖరు వరకే గడువు

ఈకేవైసీని సెప్టెంబర్ 30లోపు చేసుకోవాలని కేంద్రం స్పష్టం చేసింది. లేదంటే అక్టోబర్ 1 నుంచి 14.2 కిలోల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల సరఫరా ఉండదని చెబుతోంది. బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ లబ్ధిదారులు పూర్తి చేయాలిఎల్పీజీ వినియోగదారుల ఈ-కేవైసీ నమోదు ప్రక్రియకు ఈ నెలాఖరు వరకే గడువు ఉండగా హైదరాబాద్ మహానగరం పరిధిలో ఇంకా 12 శాతం మంది వినియోగదారులు పూర్తి చేసుకోలేదు. ఈకేవైసీ పూర్తి చేసుకోని లబ్ధిదారులకు అక్టోబర్ 01 నుంచి 14.2 కేజీల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల సరఫరా ఉండబోదని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈకేవైసీ పూర్తి చేయని వినియోగదారులతో గ్యాస్ ఏజెన్సీల వద్ద నిత్యం విపరీతమైన రద్దీ కనిపిస్తోంది. క్యూర్ (హైదరాబాద్) పరిధిలో అత్యధిక కనెక్షన్లు ఇండేన్ కంపెనీవి కాగా తర్వాతి స్థానంలో హెచ్‌పీ, మూడో స్థానంలో భారత్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. కొన్ని నెలలుగా కేంద్రం ఆదేశాల ప్రకారం ఈకేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. గతేడాదే ప్రారంభం బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే. ఈకేవైసీ ప్రక్రియ గత ఏడాది సెప్టెంబరు చివరలో మొదలైంది. కేంద్రం ఈకేవైసీ గడువును పొడిగిస్తూనే వస్తోంది. తాజాగా సెప్టెంబర్ 30ని ఆఖరి తేదీగా ప్రకటించడంతో ఇప్పటికీ ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయని లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. సాధారణ ఎల్పీజీ వినియోగదారులతో పాటు మహాలక్ష్మి, దీపం పథకాల లబ్ధిదారులు కూడా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సి ఉంటుంది. 5 కేజీ, 10 కేజీల సిలిండర్లు బయోమెట్రిక్(వేలి ముద్ర) పూర్తి చేయకుంటే రాయితీ సిలిండర్ల బుకింగ్‌లు ఆగిపోతాయని ఇప్పటికే కేంద్రం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈకేవైసీ లేని వినియోగదారులకు సాధారణ 14.2 కిలోల స్థానంలో లభ్యత మేరకు 5 కేజీ, 10 కేజీల సిలిండర్లను సాధారణ ధరల్లో ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈకేవైసీ చేసుకునేందుకు వినియోగదారులకు ఆన్‌లైన్‌లో కూడా అవకాశం ఉంది. అన్ని రకాల గ్యాస్ ఏజెన్సీలు తమ కార్యాలయాల్లో ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేస్తున్నాయి. హెచ్?పీ గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ కోసం ఇలా చేయండి ముందుగా మీ మొబైల్ ఫోన్‌లో ప్లే స్టోర్ నుంచి 'హెచ్‌పీ పే', ' ఆధార్? ఫేస్? ఆర్డీ' యాప్?లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత రిజిష్టర్‌పై క్లిక్ చేసి, మీ గ్యాస్ అకౌంట్ నంబర్?తో అనుసంధానించిన మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, ఓటీపీతో లాగిన్ అవ్వాలి. తర్వాత హోమ్ పేజీలోని మై హెచ్‌పీ ఆప్షన్‌లోకి వెళ్లి ఎల్?పీజీపై క్లిక్ చేయాలి. అప్పుడు మీకు ఈ-కేవైసీ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి, స్క్రీన్‌పై కనిపించే సూచనలను పాటించాలి. ఆపై క్యాప్చర్ ఫేస్‌పై క్లిక్ చేస్తే యాప్ తదుపరి సూచనలను తెలియజేస్తుంది. మీ ముఖాన్ని స్కాన్ చేసిన తర్వాత మీ ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తవుతుంది.

# యాదగిరిగుట్టలో తిరుమల తరహా 'డోనర్ ప్రివిలేజ్ పాలసీ' దాతల సహకారానికి తొలి ప్రాధాన్యం

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దాతలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఆలయ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చడంలో దాతల భాగస్వామ్యాన్ని పెంచడం కోసం 'డోనర్ సెల్?'ను ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధిలో భక్తులను, ముఖ్యంగా దాతలను భాగస్వాములను చేసేందుకు ఆలయ యంత్రాంగం ఒక కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానాల (తితిదే) తరహాలో 'దాతల ప్రత్యేక సౌకర్యాల' విధానాన్ని అమలు చేసే ప్రతిపాదనలు కీలక దశకు చేరుకున్నాయి. ఆలయ భారీ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చడంలో దాతల భాగస్వామ్యాన్ని పెంచడమే కాకుండా, వారు అందించే విరాళాల మొత్తానికి తగినట్లుగా ప్రత్యేక సౌకర్యాలు, గుర్తింపును కల్పించేలా ఈ విధానాన్ని రూపొందిస్తున్నారు. ఇందుకోసం ఒక 'డోనర్ సెల్' కూడా ఏర్పాటు చేశారు. కొన్ని వారాల క్రితం అధికారులు తిరుమలను సందర్శించి అక్కడి దాతల విధానం, విరాళాల స్థాయిని బట్టి కల్పించే సౌకర్యాలు, నిర్వహణ పద్ధతులను అధ్యయనం చేశారు. యాత్రికుల సౌకర్యాలు, ఆలయ మౌలిక సదుపాయాలు, గో సేవ, అన్న ప్రసాదం, సౌర విద్యుత్, క్షేత్ర సుందరీకరణ వంటి 16 అభివృద్ధి ప్రాజెక్టులకు భారీగా నిధులు అవసరం. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిధులతో పాటు దాతల నుంచి విరాళాలను సమీకరించడం ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయడం ప్రధాన ప్రతిపాదనగా ఉంది.

**అంచనా వ్యయం వివరాలు ఇలా**

అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనా వ్యయం విషయానికొస్తే భక్తుల కోసం దీక్షాపరుల మండపం (రూ.43.12 కోట్లు), నిత్య కల్యాణ మండపం, రంగ మండపం (రూ. 9.12 కోట్లు), ఆలయ నగరంలో వేద పాఠశాల (రూ.43.80 కోట్లు), మోడల్ గోశాల (రూ.50 కోట్లు), అన్నప్రసాద భవనంలో వంట, శుభ్రత, భోజన పంపిణీ నిర్వహణ (రూ.18.33 లక్షలు), ఆలయ భవనాలు, పార్కింగ్ ప్రాంతాల కోసం 4 మెగా వాట్ల సౌర విద్యుత్ వ్యవస్థ (రూ. 21 కోట్లు), రాయగిరి-యాదాద్రిగుట్ట ప్రధాన రహదారిపై తోరణం, సూచిక బోర్డుల (రూ.3.16 కోట్లు)కు నిధులు అవసరం కానున్నాయి. కొండ దిగువన ఉన్న ఐదు కూడళ్లలో విగ్రహాల ఏర్పాటు (రూ.1.65 కోట్లు), భక్తుల అదనపు వసతి సముదాయంలో రెండు కల్యాణకట్టల (తలనీలాలు సమర్పించే కేంద్రాలు) నిర్మాణం (రూ.9 లక్షలు), కొండపైన పద్మశాల మాదిరి వేంచేయు మండపానికి జాయింట్ డోమ్? ఫెసిలిటేషన్ సెంటర్ (రూ.40 లక్షలు), కొండపైన బస్టాండ్ ప్రాంతం వద్ద యాత్రికుల సౌకర్యాల కేంద్రం (రూ.45 లక్షలు), 'వైకుంఠ ద్వారం' నుంచి కొండ పైభాగానికి వెళ్లే మెట్ల మార్గంలో పైకప్పు, షెడ్ల ఏర్పాటు (రూ.1.41 కోట్లు)కు నిధులు అవసరమవుతాయి.

# కొంటే ట్యాక్స్.. తింటే ట్యాక్స్..!

సామాన్య, మధ్యతరగతి ప్రజలపై రోజురోజుకూ పన్నుల భారం విపరీతంగా పెరిగిపోతోంది. ఉదయం లేచిన క్షణం నుంచి రాత్రి పడుకునే వరకు నిత్య జీవితంలో సామాన్యుడు ఏదో ఒక రూపంలో పన్ను చెల్లిస్తూనే ఉన్నాడు. చివరకు తినే ఆహారం నుంచి తొడుక్కునే దుస్తులు, వాడే మందుల వరకు దేన్నీ వదలకుండా పన్నుల మోత మోగుతోంది. పన్నుల వసూళ్లతో ఒకవైపు సామాన్య జనానికి చుక్కలు కనిపిస్తుంటే, మరోవైపు ప్రభుత్వ ఖజానాకు మాత్రం భారీగా రాబడి సమకూరుతోంది.

**అడుగడుగునా జీఎస్టీ, పెరిగిన డిజిటల్ లావాదేవీలు**

గతంలో నిత్యావసరాలు లేదా ఏదైనా చిన్నపాటి కొనుగోలు చేసినప్పుడు పన్నుల ప్రభావం ప్రత్యక్షంగా కనిపించేది కాదు. కానీ యూపీఐ మరియు డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరిగిన తర్వాత ప్రతీ చిన్న లావాదేవీ రికార్డుల్లోకి వస్తోంది. దీంతో వీధి చివర ఉండే చిన్న దుకాణం నుంచి పెద్ద బట్టల మాల్స్, మెడికల్ షాపుల వరకు ప్రతిచోటా జీఎస్టీ చెల్లించక తప్పని పరిస్థితి ఏర్పడింది. వైద్యం కోసం మందులు కొన్నా, కుటుంబానికి దుస్తులు కొనుగోలు చేసినా బిల్లులో పన్ను శాతం చూసి సామాన్యులు నిర్ఘాంతపోతున్నారు.

**ఆదాయం తక్కువ.. పన్నుల భారం ఎక్కువ**

సగటు జీవి సంపాదన స్థిరంగా ఉన్నా లేదా తగ్గుతున్నా, నిత్య జీవితంలో కట్టే పరోక్ష పన్నులు మాత్రం నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. సంపాదనలో సింహభాగం పన్నులు, నిత్యావసర ఖర్చులకే సరిపోతుండటంతో కుటుంబ పోషణ సవాలుగా మారింది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ పన్నుల వసూళ్లు ఒకవైపు ప్రజల జేబులకు చిల్లులు పొడుస్తుంటే, మరోవైపు ప్రభుత్వాలకు మాత్రం కోట్లాది రూపాయల రాబడిని అందిస్తున్నాయి.

**ప్రభుత్వాలు పునరాలోచించాల్సిన తరుణం**

ఆదాయానికీ, కట్టే పన్నుకు పొంతన లేకపోవడంతో బ్రతకడమే భారంగా మారిందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పన్నుల విధానాన్ని సరళీకరించి, నిత్యావసర వస్తువులు మరియు అత్యవసర సేవలపై పన్ను భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి సామాన్యుడిపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నన్ను ఎన్ కౌంటర్ చేస్తారేమో అమిత్ షా రాజీనామా చేయాలి.!

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నందుకు తనను ఎన్‌కౌంటర్‌లో హతమార్చే అవకాశం ఉందంటూ ఆయన గురువారం తీవ్ర అనుమానం వ్యక్తం చేశారు. తనను హతమారుస్తామంటూ బెదిరింపులు అనేక వచ్చాయని తెలిపారు. అయితే దేశాన్ని మేల్కొలిపే క్రమంలో ఎదురయ్యే ఎలాంటి పర్యవసానాలకైనా తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ మేరకు లేహ్ హింసాత్మక ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా జరిగిన ఒక సభలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, లద్దాఖ్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా కల్పించాలని, దానిని రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు ఆరో షెడ్యూలు పరిధిలోకి చేర్చాలని కోరుతూ గతేడాది సెప్టెంబరు 24న నిరసన ప్రదర్శన జరిగింది. ఈ నిరసనలో ప్రదర్శన హింసకు దారితీసి నలుగురు మరణించారని, అందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షానే బాధ్యత వహించాలని వాంగ్‌చుక్ అన్నారు. ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. నన్ను జైలుకు పంపించారు. ఎక్కడో ఒకచోట నన్ను ఎన్‌కౌంటర్ చేసి హతమార్చవచ్చు కూడా. అది దేశానికి మేల్కొలుపు అవుతుంది' అని వాంగ్‌చుక్ అన్నారు. అలాగే గతేడాది జరిగిన లేహ్ అల్లర్లపై నిర్వహించిన న్యాయ విచారణ నివేదికను బయట పెట్టాలని వాంగ్?చుక్ డిమాండ్ చేశారు. ఆ నివేదికను బహిర్గతం చేయకుంటే లేహ్‌లో జరిగిన పోలీసు కాల్పులపై స్వతంత్ర విచారణ జరిపేందుకు ప్రజా ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు.

# బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు ప్రియాంక గాంధీ

ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి ప్రియాంక గాంధీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వివాదం చెలరేగిన నేపథ్యంలో, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్ చేపట్టి దేశంలో 13 కోట్ల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆమె ఆరోపించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ ఇందుకు సంబంధించిన ఆధారాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచారని అన్నారు. ఈ విషయంపై అధికార బీజేపీ ఇచ్చిన వివరణలను ఆమె తోసిపుచ్చారు. ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేమని అన్నారు. "క్షమించండి. ఇది చాలా పాతబడిన, బలహీనమైన వాదన. ఎస్?ఐర్? ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న దానికి ఆధారాలు ఉన్నాయి. నా సోదరుడు చాలా విలేకరుల సమావేశాల్లో వాటిని చూపించారు. ప్రజల ముందు ఆ ఆధారాలను ఉంచారు. ఇప్పుడు ఆ విషయం స్పష్టమైంది. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలిగించారు. దీనిపై బీజేపీ కుంటిసాకులు చెప్పడం మానేయాలి'' అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లో నకిలీ కిరీటం..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో తీవ్ర సంచలనం చోటుచేసుకుంది. ఆలయ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన అసలైన బంగారు కిరీటం మాయమై, దాని స్థానంలో నకిలీ కిరీటం ప్రత్యక్షం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. 2012 వ సంవత్సరంలో తమిళనాడుకు చెందిన భక్తులు శబరిమల అయ్యప్ప స్వామికి 55.72 సవర్ల బరువున్న బంగారు కిరీటాన్ని కానుకగా సమర్పించారు. అప్పట్లో నమోదు చేసిన రికార్డుల ప్రకారం ఆ కిరీటం బరువు 445 గ్రాములుగా ఉంది. అయితే, ఇటీవల కేరళ హైకోర్టు ఆదేశాల మేరకు అమికస్ క్యూరీ జస్టిస్ కేటీ శంకరన్ ఆధ్వర్యంలో ఆలయంలోని విలువైన వస్తువులు, ఆభరణాల తనిఖీ ప్రక్రియ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రస్తుతం స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న కిరీటం బరువు కేవలం 240 గ్రాములు మాత్రమే ఉన్నట్లు తేలడంతో అధికారులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అసలైన కిరీటంలో సగం బరువు కూడా లేకపోవడంతో ఆభరణాన్ని మార్చేసి నకిలీది పెట్టారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ నిబంధనల ప్రకారం అత్యంత భద్రత కలిగిన స్ట్రాంగ్ రూమ్‌లోకి ప్రవేశించేందుకు కేవలం కార్యనిర్వహణాధికారికి (ఈఓ) మాత్రమే అనుమతి ఉంటుంది. అలాంటిది స్ట్రాంగ్ రూమ్‌లోని విలువైన బంగారు కిరీటం ఎలా మాయమైందనే కోణంలో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి అసలు నిజాలు బయటపెట్టాల్సి ఉంది..

# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-చట్టాలు కాగితాలకే పరిమితం కాకుండా అమలులో ఉండాలి ఎస్ఎఫ్ఐ**

**-మోడీ హటావో -బేటి బచావో . ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 25:(తెలంగాణ పత్రిక):-

భారత విద్యార్థి ఫెడరేషన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ 80ఏళ్ల స్వాతంత్రం భారతదేశంలో రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువవుతోందని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్న పరిస్థితి దేశంలో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శిం



చారు. దేశంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల బీహార్‌లో మైనర్ బాలికపై జరిగిన దాడి, ఢిల్లీలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరిఖనిలో మహిళపై జరిగిన హత్య ఘటన కూడా కలవరపరిచిందన్నారు. గత కొంతకాలంగా మహిళలు, బాలికలపై వరుసగా దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు వాటిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన “బేటీ బచావో బేటీ పడావో” నినాదం కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, మహిళలు మరియు బాలికలకు భద్రత కల్పించేలా ఆచరణలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మహిళా రక్షణ చట్టాలను, సంబంధిత ప్రత్యేక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళా రక్షణ చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. మహిళలకు, బాలికలకు భద్రత కల్పించే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్, రెమడాల లోహి, గంగోత్రి, సమీర్ బన్ని, కల్పన, రాధిక, కళ్యాణి, మంజుల, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నేతలు

**-కేటీఆర్, జగదీష్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు పై చేసిన వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు**

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 25:(తెలంగాణ పత్రిక):-

మాజీ మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీష్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుపై అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై దామరచర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కమిటీ, నాయకులు తీవ్రంగా స్పందించారు. శుక్రవారం రెడ్డికాలని బారాస పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను పక్కదారి పట్టించేందుకు వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రైతులకు విద్యుత్ సరఫరా రెండు పంటలకు సాగునీటి విడుదల వంటి ప్రధాన సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున ప్రశ్నిస్తోందని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద నిర్వహించిన ధర్నా సందర్భంగా రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే బీఆర్ఎస్ నాయకుల ఉద్దేశమని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఆరోపణలు చేయడం కాకుండా, రైతుల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. బీ.ఆర్.ఎస్ నాయకుల మాట్లాడు



తూ మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పై వ్యక్తిగత ఆరోపణలు చేసిన ఈ అదికార పార్టీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి కి ఎం తెలుసనీ నియోజకవర్గ ప్రజల కోసం ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ప్రజలందరికి తెలుసునని మీ హయంలో, మీ చేతకాని పాలనలో నియోజకవర్గ అభివృద్ధి ఇంకొక 10 సంవత్సరాలు వెనిక్కి వెళ్లిందని వాపోయారు. నువ్వు నియోజకవర్గానికి పట్టిన దరిద్రానివి నువ్వు పోతే ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. మా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మరియు వారి కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దూషణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మీ సంగతి కూడా ప్రజలందరికి తెలుసునని మీరు రాజకీయాలలో రాకముందు మీ అఫడవిట్ లో పొందుపరచిన ఆసుల వివరాలు ఏందో ఇప్పుడు ఎలా డబుల్, త్రిబుల్ అయిందో అందరికి తెలుసు ఇంకా ఎన్నికల చివరి నిమిషం వరుకు మీ 120లారీలు అన్ని వేలంపాటకి వెళ్ళే స్థితి నుంచి మళ్ళి ఎలా వెనక్కు వచ్చాయో మీ అక్రమ సంపాదన గురించి అందరికి తెలుసు లక్ష్మా రెడ్డి .. ఖబడ్దార్ నీ బండారం అంత ఇంకొద్ది రోజుల లో బయటపడుతు 0దని నిన్ను మరల ఆంధ్రాకు పంపే వరకు నియోజకవర్గ ప్రజలు ఏమి విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. 556 కోట్ల రూపాయలతో మా దామరచర్ల ఉమ్మడి మండలంలో 4 ఎత్తిపోతల పథకాలు మాజీ ఎమ్మెల్యే గౌరవ భాస్కర్ రావు మంజూరు చేయిస్తే అవి కూడా చేయించలేని చేత కాని దద్దమ్మ నువ్వు ఇంకా నువ్వు అభివృద్ధి, నీతి నిజాయతి , చిత్తశుద్ధి గురించి మాట్లాడుతు న్నావ్.. ఇంకో సారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే నాలుక కోస్తా మని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎండి. యూసుఫ్, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బైరం సంపత్, మాజీ జడ్పీటీసీ అంగోతు లలిత హాతిరాం నాయక్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు సోము సైదిరెడ్డి, ధీరావత్ పాచు నాయక్, మాజీ సర్పంచ్ లావూరి శ్రీను నాయక్, ఉద్యమ నాయకులు కొండారపు నాగేశ్వర్ రావు, కొండారపు శ్రీనివాస్, రాష్ట్ర బిఆర్ఎస్వి కార్యదర్శి ఎండి.షోయబ్, యువజన నాయకుడు రమావత్ వినోద్ నాయక్, వాంకు డోతు అఖిల్ నాయక్, ధీరావత్ మెగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడాకారిణి బానోతు ఈశ్వరిని అభినందించిన డీఈవో

నంగునూరు, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):

సాఫ్ట్ బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి, నంగునూరు మండలం గట్లమల్యాల ఉన్నత పాఠశాల విద్యార్థిని బానోతు ఈశ్వరిని సిద్ధిపేట జిల్లా పరిషత్ సీఈవో, ఇంఛార్జి జిల్లా విద్యాధికారి రమేశ్ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్, గట్లమల్యాల బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి మాధవీలతతో పాటు గట్లమల్యాల పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఈశ్వరి శుక్రవారం సాయంత్రం డీఈవోను కలిసింది. చైనాలో అక్టోబర్ 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న



ఏషియన్ సబ్ జూనియర్ గేమ్స్‌లో భారతదేశం తరఫున పాల్గొననున్న ఈశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి, దేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణమన్నారు. క్రీడల్లో విద్యార్థులు రాణించేందుకు పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సాహం, సరైన శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈశ్వరి కృషి, పట్టుదల, ప్రతిభ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం మాదాసి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్, హెచ్‌డబ్ల్యూఓ మాధవీలతతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈశ్వరిని అభినందించారు. అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటుకుని, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భారత జెర్సీతో అంతర్జాతీయ క్రీడా వేదికపై అడుగుపెడుతున్న బానోతు ఈశ్వరికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాభిమానులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# 3టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**-పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇరువర్గాలపై కేసులు.**

**-అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25

గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సిబ్బంది నిమగ్నమై ఉన్న సమయంలో, శుక్రవారం కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కుటుంబ వివాదానికి సంబంధించి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం దూషించుకోవడంతో పాటు దాడులకు పాల్పడటమే కాకుండా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని నెట్టివేసి వారి విధులకు ఆటంకం కలిగించిన ఘటనపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. కొరదల కుమార్ అతని భార్య వినోదకు సంబంధించిన కుటుంబ వివాదం నేపథ్యంలో ఇరువర్గాల వారు కొత్తగూడెం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ క్రమంలో



మాటామాట పెరిగి పరస్పరం దూషించుకోవడంతో పాటు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో దున్నపోతుల రాజు అనే వ్యక్తిపై ఇటుక/రాయితో దాడి చేయడంతో ముక్కుపై రక్తగాయం అయినట్లు ఫిర్యాదు అందింది. అలాగే వెంకటమల్లు అనే మహిళను కొంతమంది వ్యక్తులు జుట్టు పట్టుకుని, చేతులతో కొట్టినట్లు మరో ఫిర్యాదు అందింది. ఇరువర్గాల మధ్య పరస్పరం బెదిరింపులు, దూషణలు జరిగినట్లు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఘర్షణను అదుపు చేసే క్రమంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను సైతం ఇరువర్గాల వారు నెట్టివేసి, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వారి విధులకు ఆటంకం కలిగించడం జరిగింది. ఈ ఘటనపై అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఆటంకం కలిగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన



పెద్ద శంకరంపేట్ .మెదక్ జిల్లా.. 25/09/2026..

పెద్ద శంకరంపేట్.. పెద్ద శంకరంపేటలోని 9వ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోషణ మాసంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారంపై గర్భిణీ స్త్రీలు బాలింతలకు చిన్నారులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్ సరళ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు..

# వందేమాతరం సామూహిక గీతా లాపన



పెద్ద శంకరంపేట్ మెదక్ జిల్లా ..25/09/2026..

పెద్ద శంకరంపేట్.. విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ పిలుపుమేరకు నమామి భారతం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు సామూహిక వందేమాతరం గీతాలాపన పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు..శ్రీ సరస్వతి శిశు మందిర్. సంస్కార్ విద్యాలయం. మంతన్ పాఠశాల. సాయి చైతన్య పాఠశాల డాన్ బాస్కో పాఠశాల. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో సామూహిక వందేమాతర గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు.. క్రాంతి లాల్. ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. కరస్పాండెంట్ లు సీతారామారావు. గంగాధర్ గౌడ్ నాగ్ నాథ్. శ్రావణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ‘మాధవ నగర్ కాలనీ గణేష్ 3 లక్షల 09 వేల 999 ధర పలికిన లడ్డు



పెద్ద శంకరంపేట్ మెదక్ జిల్లా..25/09/2026...

పెద్ద శంకరంపేట పట్టణంలోని మాధవ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంలో హైదరాబాద్ మేడ్చల్ కు చెందిన గజం సాయికిరణ్ రూ..3 లక్షల 09వేల 999 రూపాయలకు దక్కించుకున్నాడు... లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న గజం సాయికిరణ్ కు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపి సన్మానించారు.... అదే కాలనీలో రెండవ లడ్డు కాలనీకి చెందిన సాంబయ్య గారి ప్రభాకర్ 66 వేల 666 దక్కించుకున్నాడు.. పేటలో పలు వినాయకులను అందంగా అలంకరించిన వాహనాలపై ఉంచి తిరుమలాపూర్ చెరువులో నిమజ్జనం చేశారు.. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు రాగం శ్రీనివాస్.. కమిటీ సభ్యులు ప్రభాకర్ భాను ప్రకాష్. పెంటయ్య. డాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి.. చకిలం సంతోష్ కుమార్.. గంగారెడ్డి తదితరులున్నారు...



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## గిరిజన రైతులకు సేంద్రియ బాట ఐటీడీఏ చేయూత

-రసాయనాలకు స్వస్తి.. సేంద్రియానికే స్వాగతం
-రాయపాడులో గిరిజన రైతులకు ఐటీడీఏ శిక్షణ



ఆళ్ళపల్లి సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ఐటీడీఏ భద్రాచలం ముందుకు వచ్చింది.ఆళ్ళపల్లి మండలం రాయపాడు గ్రామంలో శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం, అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'సేంద్రియ ఎరువుల తయారీ' పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ డీడీఎం హరికృష్ణ మాట్లాడుతూ, గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. సొంతంగా సేంద్రియ ఎరువులు తయారు చేసుకునే రైతులకు ఐటీడీఏ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ శిక్షణతో రైతులు స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.రైతులకు యూనిఫాం దుస్తులు, వర్మీ కంపోస్ట్ తయారీకి అవసరమైన వానపాములనులి అధికారులు అందజేశారు.అనంతరం ఏడీఏ తాతారావు మాట్లాడుతూ, వర్మీ కంపోస్ట్ వాడకం వల్ల భూసారం గణనీయంగా పెరుగుతుందని, పంటలు ఆరోగ్యంగా ఎదిగి వేర్లు బలంగా విస్తరించి అధిక దిగుబడి వస్తుందని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆళ్ళపల్లి వ్యవసాయ అధికారి కుమార్ రాజు, ఇల్లందు వైటీసీ ప్రిన్సిపల్ అనసూయ, రాయపాడు సర్పంచ్ చిన్నపాపయ్య, స్థానిక నాయకులు పెండకట్ల పాపారావు, రైతులు పాల్గొన్నారు.

## గోదావరి వరద పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

-క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ అంకిత్.




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25

జిల్లాలో వర్షాలు, గోదావరి వరద పరిస్థితిపై జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షపాతం, గోదావరి నీటిమట్టం, రహదారులు, వంతెనలు, పాఠశాలలు, పంటలు, ఇళ్ల నష్టంపై మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాణహిత నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం నీటిమట్టం 25 నుంచి 30 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, సిబ్బంది విధులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలోని పాత వంతెనలు, కల్వర్టులు, రహదారులను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న బ్రిడ్జి పనికి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలతో పంటలకు ఎలాంటి నష్టం లేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటలు, ఇళ్ల నష్టం తదితర పరిస్థితులను పరిశీలించి నష్టం ఉంటే వెంటనే నివేదించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు హెడ్‌క్వార్టర్లలో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలంలో సర్వేను పరిశీలించిన

-సర్వే నంబర్ 549/1లో సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం.
-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25

ఇల్లందు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన సర్వే నంబర్ 549/1లోని స్థలంలో చేపడుతున్న సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలానికి సంబంధించి కొంతమంది రైతులు తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలతో కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో, కోర్టు ఆదేశాల మేరకు చేపడుతున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వే నంబర్ 549/1లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం 20 ఎకరాల స్థలాన్ని ప్రతిపాదించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ రికార్డులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వివరాలు, పాత నక్షాలు, పాస్‌బుక్‌లు, భూభారతి రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన వివరాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో



భూమి విస్తీర్ణం, సరిహద్దులు, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్థలానికి సంబంధించిన పాత రికార్డులు, సర్వే వివరాలు, నక్షాలు, ఇతర పత్రాలను సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చాలని అధికారులను ఆదేశించారు. సర్వే సందర్భంగా అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు తమ వద్ద ఉన్న పాత పాస్‌బుక్‌లు, భూ సంబంధిత పత్రాలను కలెక్టర్‌కు చూపించారు. తాము గతంలో సదరు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ వచ్చామని, తమ భూముల సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని కోరారు. పాఠశాల నిర్మాణానికి భూమి అవసరమైతే



నిబంధనల ప్రకారం తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సమర్పించిన పత్రాలు, సంబంధిత అధికారుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించిన కలెక్టర్, సర్వే నంబర్ 549/1లో అన్ని శాఖల సమక్షంలో సర్వేను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి, రికార్డుల ఆధారంగా వాస్తవ సరిహద్దులను నిర్ధారిస్తూ సమగ్ర నివేదికను సమర్పించాలని రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు ఇల్లందు తాసిల్దార్ ఖాసిం, ఏడి సర్వే శ్రీనివాస్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోయిరా గణపయ్య భోసిలో కర్ర వినాయకునికి నిమజ్జనం



తానూర్:25సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

11రోజులు విశేష పూజలందుకున్న తానూర్ మండలం భోసిలోని కర్ర వినాయకుడి నిమజ్జనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు, ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు. నవరాత్రి ఉత్సవాల చివరి రోజు కర్రవినాయకుని దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపులు చెల్లించుకున్నారు. శోభయాత్రకు ముందు ఉట్టి



కొట్టి(దహిహండి) పూజలు నిర్వహించారు. కర్ర వినాయకుని లడ్డూను వేలంలో గ్రామానికి చెందిన భక్తుడు పసుల భోజన్న రూ,,71000వేలకు సొంతం చేసుకున్నారు. లడ్డు సొంతం చేసుకున్న దంపతులను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొనేందుకు భక్తులు పోటీపడ్డారు. భావి సమీపంలోకి తీసుకెళ్లి నీళ్లు చల్లి ప్రత్యేకంగా తయారు చేసిన బీరువాలో కర్ర వినాయకుని



భద్రపరిచారు. శోభాయాత్రలో డప్పు చప్పులతో తీన్మార్ స్టెప్పులతో శోభయాత్ర పొడవున గణనాథునికి మహిళల మంగళహారతులతో స్వాగతం పలికారు. అక్షింతలు చల్లి దీవించమని వేడుకున్నారు అందరిని చల్లంగా కాపాడుతూ ఆరోగ్యంగా ఉంచాల ని పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉత్తం భలే రావు, వీడీసీ అధ్యక్షులు బాలాజీ, గ్రామ సర్పంచ్ పసులసాగరబాయినాగనాథ్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు

## మహిళలకు హ్యాండ్ మేడ్ జ్యువెలరీపై శిక్షణ

-నైపుణ్యాన్ని ఉపాధిగా మలుచుకుని స్వయం సమృద్ధి సాధించాలి

నంగునూరు, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):

మహిళా ఆర్థిక సాధికారతలో భాగంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరులో హ్యాండ్ మేడ్ జ్యువెలరీ తయారీపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అదనపు డీఆర్డీవో సుధీర్ మాట్లాడుతూ మహిళలు నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబానికి అదనపు ఆదాయ వనరుగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణలో చురుకుగా పాల్గొని, నేర్చుకున్న నైపుణ్యాలను భవిష్యత్తులో ఉపాధి, స్వయం ఉపాధి కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ గేమూ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో నైపుణ్యాభివృద్ధి మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎంతో కీలకమని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, తాము అభివృద్ధి చెందడంతో పాటు తమతోటి మహిళలకు కూడా మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. ఈడీఐఐ సంస్థ అధికారి ఎడ్మండ్ భూపతి మాట్లాడుతూ మొత్తం 22 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. థియరీతో పాటు ప్రాక్టి



కల్ శిక్షణను అందించి, హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీకి సంబంధించిన వివిధ అంశాల్లో మహిళలకు పూర్తి స్థాయి నైపుణ్యాన్ని అందించనున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, నేర్చుకున్న నైపుణ్యాలను స్వయం ఉపాధిగా లేదా చిన్న వ్యాపారంగా అభివృద్ధి చేసుకునేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. నంగునూరు సర్పంచి బాల పోచయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. హ్యాండ్‌మేడ్ జ్యువెలరీకి మార్కెట్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని మహిళలు స్వయం ఉపాధి పొందాలని సూచించారు. తమకు లభిస్తున్న అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**25 మంది మహిళల ఎంపిక**

శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యే మహిళా అభ్యర్థుల



ఎంపిక ప్రక్రియను నిర్వహించి 25 మంది మహిళలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. 22 రోజుల శిక్షణలో జ్యువెలరీ తయారీ నైపుణ్యాలతో పాటు, స్వయం ఉపాధి, చిన్న వ్యాపార నిర్వహణకు సంబంధించిన అంశాలపై కూడా అవగాహన కల్పించనున్నారు. హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీ ద్వారా మహిళలు తమ ఇంటి నుంచే చిన్న స్థాయి వ్యాపారాన్ని ప్రారంభించి, తమ నైపుణ్యానికి అనుగుణంగా ఆదాయాన్ని పెంపొందించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. "నైపుణ్యం -- స్వయం ఉపాధికి బాట, మహిళా సాధికారతకు పునాది" అనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్, వీవో, వీవోఏ ప్రతినిధులు, శిక్షణకు ఎంపికైన మహిళా అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు అయిదు రోజుల ప్రత్యేక శిక్షణ

-అక్టోబర్ 5 వ తేదీ నుంచి రెండు విడతలుగా శిక్షణ
-గ్రామ పంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన

నంగునూరు, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు అక్టోబర్ 5వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. గ్రామ పంచాయతీల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించాల్సిన సేవలపై వార్డు సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించడమే శిక్షణ లక్ష్యమని పేర్కొన్నారు.



శిక్షణ కార్యక్రమాన్ని రెండు విడతల్లో నిర్వహించనున్నారు. ఒక్కో విడతలో 110 మంది చొప్పున మొత్తం 220 మంది వార్డు సభ్యులకు రెండు విడతల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో విడతలో ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో అప్పలాయ చెరువు, దర్గపల్లి ,జేపీ తండా, కొండం రాజు పల్లి, మగ్దుంపూర్, ముండ్రాయి, నంగునూరు, పాలమాకుల, రాజగోపాలపేట, రాంపూర్ సిద్ధన్నపేట వెంకటాపూర్ గ్రామాల వార్డు సభ్యులకు, రెండవ విడతలో అక్కెనపల్లి, అంక్షాపూర్, బద్దిపడగ, గట్ల మల్యాల, గణపురం, ఖానాపూర్, ఖాతా, కోనాయిపల్లి, మైసంపల్లి, నర్మెట, సంతోష్ నగర్, తిమ్మాయిపల్లి గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. శిక్షణలో గ్రామ పంచాయతీల నిర్వహణ విధానం, వార్డు సభ్యుల విధులు--బాధ్యతలు, గ్రామ సభల నిర్వహణ, పంచాయతీ సమావేశాల్లో వార్డు సభ్యుల పాత్ర తదితర అంశాలపై నిపుణులు, అధికారులు అవగాహన కల్పించనున్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేసే విధానం గురించి కూడా వివరించనున్నారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి ప్రజా సేవలకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు సభ్యుల భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర వేయడంలో వారి పాత్ర, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధానాన్ని వివరించనున్నారు.దమండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు నిర్ణయించిన తేదీల ప్రకారం శిక్షణకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. శిక్షణ ద్వారా వార్డు సభ్యులకు తమ విధులు, బాధ్యతలపై మరింత స్పష్టత ఏర్పడి, గ్రామ పంచాయతీల పరిపాలనలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని అధికారులు తెలిపారు.

# యూసుఫ్ పేటలో వైభవంగా గణేష్ నిమజ్జోత్సవం







-11 రోజుల పూజల అనంతరం గంగమ్మ
-ఒడికి లంబోదరుడు:
-ఆర్య సమాజం వద్ద ఉత్సాహంగా లడ్డు వేలం పాట

పాపన్నపేట, సెప్టెంబర్ 25:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో 11 రోజులుగా భక్తుల పూజలందుకున్న వినాయకుడు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు ఘనంగా నిర్వహించారు. 11 రోజుల పాటు ఆధ్యాత్మిక శోభతో విలసిల్లిన గ్రామంలో నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని నిమజ్జన శోభాయాత్రను ఎంతో వైభవంగా నిర్వహించారు.

**గ్రామ పుర వీధుల్లో ఘనంగా శోభయాత్ర**

ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో బొజ్జ గణపయ్యను అధిష్టింపజేసి, గ్రామంలోని ముఖ్యమైన పుర వీధుల గుండా నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు, భక్తులు భక్తి పాటలకు డప్పు చప్పుల డిజే సౌండ్స్ తో ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. గణపతి బప్పా మోరియా, అంటూ భక్తులు చేసిన నినాదాలు ఊరంతా హోరెత్తాయి. ఇళ్ళ ముందు మహిళలు గణనాథునికి మంగళహారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి వీడ్కోలు పలికారు.

**ఆర్య సమాజం వద్ద ఉత్సాహంగా లడ్డు వేలం పాట**

శోభయాత్ర గ్రామంలోని ఆర్య సమాజం ప్రాంగణానికి చేరుకోగానే గణనాథుని దివ్య ప్రసాదమైన లడ్డు వేలం పాటను నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు ఈ వేలం పాటలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకునేందుకు తీవ్ర పోటీ నెలకొంది. గణపయ్య లడ్డును దక్కించుకోవడం వల్ల తమ ఇంట్లో శుభాలు జరుగుతాయని, ఐశ్వర్యం ప్రాప్తిస్తుందని నమ్మకంతో భక్తులు పోటీపడి పాట పాడారు. అనంతరం వేలం పాటలో విజేతగా నిలిచిన భక్తుడిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు.

**చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం**

వేలం పాట పూర్తయిన అనంతరం శోభాయాత్ర స్థానిక చెరువు వద్దకు చేరుకొని చెరువు గట్టు వద్ద స్వామివారికి చివరి ఘటంగా ప్రత్యేక పూజలు, హారతి సమర్పించారు. అనంతరం ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామస్తులంతా కలిసి వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు అండగా కాంగ్రెస్ నాయకులు లీలగ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్

-బాధిత కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సాయం

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 25 ( తెలంగాణ పత్రిక):



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయాన్ని అందిస్తూ లీల గ్రూప్ చైర్మన్, డాక్టర్ మోహన్ నాయక్ అండగా నిలిచారు. చిన్నశంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల ప్రమాదాలు, అనారోగ్యంతో గురైన కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను శుక్రవారం పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. చిన్నశంకరంపేట మండల కేంద్రానికి చెందిన విలేకరి దేవరాజు సుమారు మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. దేవరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం తన వంతుగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దూదేకుల షబ్బీర్ కుటుంబాన్ని కూడా పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు అనంతరం కామారం తండాలో పర్యటించి ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన మూడవత్ కుమార్, గుండెపోటుతో మృతి చెందిన హలావత్ యాదగిరి, హలావత్ మహేందర్ కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. చిన్నారులను, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, కష్టకాలంలో వారికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందించడమే కాకుండా, వారి వెంట తాము ఉన్నామనే భరోసాను కల్పించారు. వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు కామారం తండా సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ హలావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలను పరామర్శించి, వారికి తన వంతు ఆర్థిక సహాయం అందించిన లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పేద కుటుంబాల కష్టాలను గుర్తించి వారికి అండగా నిలవడం అభినందనీయమన్నారు. బాధిత కుటుంబాలకు ఇలాంటి సహకారం ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు నవీన్ కుమార్, ప్రభాకర్, అరుణ్ యాదవ్, సందీప్, లక్ష్మణ్, నరేష్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

-ఐసిడిఎస్ ముధోల్ సిడిపిఓ రాజశ్రీ

తానూర్:25సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





తానూర్ సెక్టార్ మండల కేంద్రంలో ని నాలుగ అంగన్వాడిలో కేంద్రంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సర్పంచ్ సుగంధ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు సమతుల్య ఆహారం, పోషకాహార ప్రాధాన్యత, పిల్లల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.అలాగే ఐసిడిఎస్ పోషణ అభియన్ రోజా మాట్లాడుతూ పోషకాహార ప్రమాణం చేయించి, కుటుంబ సభ్యులు పిల్లల ఆరోగ్యం, విద్య, శుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆయుర్వేదిక్ డాక్టర్ జె.లలిత మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి పోషకాహార పదార్థాల వినియోగంపై వివరించారు. ఉప్పు, చక్కెర ,నూనె వాడకం తగ్గించాలని సూచించారు అలాగే గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల్లో పోషకాహార లోపం నివారణకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నికిత కార్యదర్శి షఫీ, అంగన్వాడి టీచర్లు పవర్ వందన, శోభ, మనిషా, సావిత్ర, అనిత, సరస్వతి, సురేఖ, చంద్రకళ, నందబాయ్, వాణి, సంగీత, సవిత, అర్చన, లక్ష్మీ, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భాజపా నాయకుల ఘన నివాళులు

పాలకుర్తి సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):



అంత్యోదయ ఆలోచనకు ఆద్యుడు, ఏకాత్మ మానవతావాద దార్శనికుడు పూజ్య పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులులు అర్పించారు, ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దీన్ దయ ఉపాధ్యాయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపన చేయడమే కాకుండా పార్టీని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తూ పార్టీయే జీవితంగా భావించి పార్టీ కొరకు తన జీవితాన్ని ,తన ప్రాణాన్ని సైతం అర్పించిన ప్రజా నాయకుడు అని వారి బాటలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు లకావత్ రవి నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్ మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్,మండల నాయకులు కరుణాకర్,ముస్కు ఉపల్లయ్య, ముస్కు చంద్రబాబుమరియు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# భక్తి.. దేశభక్తి కలగలిసిన వేళ

తానూర్:25సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





మండలం లోని భోసి గ్రామంలో శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని ఆలయంలో విద్యాభారతి ఆధ్వర్యంలో 'నమామి భారతం' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహానాడు చంద్ర చటర్జీ జయంతిని పురస్కరించుకుని వందేమాతరం సామూహిక గానం నిర్వహించారు. విద్యార్థులు, భక్తులు, స్థానికులు పాల్గొని దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యాభారతి ప్రతినిధులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు

-రబింద్ర పాఠశాల గేయాన్ని అల పించిన విద్యార్థులు



ముధోల్:25సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉత్సవాలను నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో వందేమాతరం గేయాన్ని సామూహికంగా విద్యార్థులంతా కలిసి అలపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. భారతదేశ బానిస సంకెళ్లను త్రించే, స్వతంత్ర సమర పోరాటంలో వందేమాతరం నినాదం తో ముందుకెళ్లారన్నారు. ఎంతో మంది భారతీయులను ఈ గేయం తట్టి లేపిందని గుర్తుకు చేశారు. 1875 లో బంకించంద్ర చటర్జీ రాసిన , ఆనంద్ మాట్ అనే పుస్తకం నుండి తీసుకున్నారన్నారు.నేటికి వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం తో ప్రతి ఒక్కరు వందేమాతరం గేయాన్ని ఆలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 25



తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జమ్మికుంటకు చెందిన ఎస్కే. ఆశా బేగం (ఫస్ట్ ఇయర్) అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. కరీంనగర్‌లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ మీట్ పోటీల్లో అండర్-18 బాలికల లాంగ్ జంప్ ఈవెంట్‌లో ప్రథమ స్థానం సాధించింది. దీంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 26, 27 తేదీల్లో హన్మకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ మీట్ పోటీల్లో ఆశా బేగం పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఏ. అశ్విని విద్యార్థినిని అభినందించారు. అలాగే పి ఇ టి, హఫ్సా , మంగా, బోధన, బోధనేతర సిబ్బంది ఆశా బేగంను అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# తప్పిపోయిన మహిళ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

తెలంగాణ పత్రిక/ఓదెల (25 సెప్టెంబర్)



పోత్కపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో గల జీలకుంట గ్రామానికి చెందిన కొలుపుల ఐలమ్మ 70 సంవత్సరాలు ఈనెల 20న మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఐలమ్మ ఇంటి నుండి కుమార్తె జానా సులోచన ఇంటికి వెళు _న్నాను అని చెప్పి వెళ్ళిపోయిందని సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు జీలకుంట గ్రామ చుట్టుపక్కల ప్రాంతాలను బంధువులకు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని కుమారుడు కొలుపుల సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సనత్ రెడ్డి తెలిపారు.

# సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎలుకల కలకలం



**పాలకుర్తి సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):**

పాలకుర్తి మండల కేంద్రము లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎలుకల కలకలం తో 14 మంది విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును గేటు వద్ద అడ్డుకున్న పోలీసులు.గేట్ వద్దనే ఎర్రబెల్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర సెక్రటరీ తో ఫోన్లో మాట్లాడి విద్యార్థుల పరిస్థితిలను వెల్లడించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు .ప్రభుత్వ హాస్టల్ లలో కనీస వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, 14 మంది విద్యార్థినిలకు ఎలుకలు కరుస్తుంటే అధికారులు సిబ్బంది ఏం చేస్తున్నారు.బిఆర్ఎస్ హయాంలో సంవత్సరానికి రెండు సార్లు పాఠశాలకు వెళ్లి వారి పరిస్థితులను తెలుసుకునేది,అధికారుల ద్వారా పాఠశాలకు కనీస అవసరాలు తెలుసుకొని అన్ని తీర్చేది,కేసీఆర్ హయాంలో ఇలాంటి సంఘటనలు ఒక్కటి కూడా జరుగలేదు.గతంలో ఈ పాఠశాల వాచ్ మెన్ కి పాము కరిచింది,ప్రభుత్వనికి ఎందుకు గురుకుల పాఠశాల విద్యార్థునిలపై ఇంత నిర్లక్ష్యంపిల్లలకు ధైర్యం చెప్పడానికి వస్తే లోపలికి పోకుండా ఆపుతారా దుర్మార్గపు పాలన రాష్ట్రంలో కొనసాగుతుంది పిల్లల తల్లి తండ్రులకు కూడా సమాచారం ఇవ్వలేదు.

# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే పదవులు

**-మాజీ ఎమ్మెల్యే గడ్డి విట్టల్ రెడ్డి**



**ముధోల్:25సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు పదవులు దక్కుతాయని ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శిగా విట్టల్ కాంబ్లే, కార్యదర్శిగా సూదుల గౌతమ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా శాలువా తో సన్మానించి అభినందించారు. దీంతో ఆయన మాట్లాడుతూ..కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని, వారి కృషి వల్లే పార్టీ ప్రజల్లో మరింత బలోపేతం అవుతుందన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికులు పనిచేస్తామని నూతనంగా ఎన్నుకోబడిన ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, ముధోల్ మండల అధ్యక్షులు సాపెవార్ కిష్టయ్య, ఉపాధ్యక్షులు వంశీకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ సాయిరాం, కార్యకర్తలు,నాయకులు తతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ విజయరమణారావుకు పాలాభిషేకం చేసిన నాయకులు

**తెలంగాణ పత్రిక/ ఓదెల (25 సెప్టెంబర్)**



ఓదెల మండలం లోని రూప్ నారాయణపేట గ్రామంలో 4.14 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు మంజూరు చేయించినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రూప్ నారాయణపేట గ్రామంలో 4.14 కోట్ల తో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి తెలంగాణ విద్యుత్ సబ్ స్టేషన్ నేషనల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నిర్మిస్తున్నట్టు ఆర్డర్ కాపీ జారీ చేసిందని ఈ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే విజయరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అంతే కాకుండా కుండా రైతులకు ఎలాంటి లో వోల్టేజ్ సమస్య లేకుండా అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగొని రమా శ్రీనివాస తో పాటు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచ్ ఆవాల ప్రసాద్ అంబాల కొమురయ్య పడాల రాజు రాగిడి శ్రీనివాసరెడ్డి సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ అంకం రమేష్ నీళ్ల శ్రీనివాస్ రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరు సమ్మిరెడ్డి జిల స్వప్న సంతోష్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

# వచ్చే దిశ మీటింగ్ వరకు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలి

**-(దిశ)జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ**
**-అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**
**-కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**-దిశ సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు**

**మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 సెప్టెంబర్**






మెదక్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు వాటి ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.దశుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (ఐఅర్తీఅష్ ఐవజవశ్రీశీజూఎవత్ జశీశీతీఎఅఘ్అశీఅ ఖఅస వీశీఅఱశీతీఅస్త్ర జశీఎఎఙవవ -- ఐ×ూనూ) సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. సమావేశంలో ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, విద్యుత్, మహిళా మరియు శిశు సంక్షేమం, సామాజిక సంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద జిల్లాకు మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఎంపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్యం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తదితర సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎంపీ సూచించారు. రామ్ జీ బి వి పథకం ద్వారా చేపడుతున్న పనులు నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా చూడాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా ప్రణాళికాబద్ధంగా ఉండాలని సూచించారు. విద్యా రంగంపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. తాగునీటి పథకాల పురోగతిని సమీక్షించిన ఎంపీ, ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాలను చేరుకుంటాయని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాకు అందుతున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై శాఖల వారీగా అధికారులు నివేదికలు సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన కారణాలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీ సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. అధికారుల సమన్వయంతో పథకాలు ప్రజలకు అందేలా చూడలన్నారు. ఎంపీ రఘునందన్ రావు గారు సూచించిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, వచ్చే దిశ మీటింగ్ వరకు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ జోజి, జిల్లా స్థాయి అధికారులు, దిశా కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు.. ఇద్దరి అరెస్ట్

**-సోషల్ మీడియా ప్రచారం కోసం లేఖలు..**
**వివరాలు వెల్లడించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**

**మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 సెప్టెంబర్**






మావోయిస్టుల పేరుతో తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎర్ర వస్త్రాలు, బెదిరింపు లేఖలు ఉంచిన ఘటనలో మెదక్ జిల్లా పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. నాగులపల్లి గ్రామానికి చెందిన బండ మధు (23), చింతకింది శ్రీధర్ (23)లను అరెస్టు చేసి, వారి నుంచి బైక్, రెండు మొబైల్ ఫోన్లు, నల్లరంగు రెయిన్‌కోట్, శాలువా, పెన్నులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.
ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. 21న అర్ధరాత్రి సుమారు 01:30 గంటలకు మాస్క్ ధరించిన వ్యక్తి తూప్రాన్ పోలీస్‌స్టేషన్‌లోకి ప్రవేశించి లేఖతో కూడిన ఎర్ర వస్త్రాన్ని రిసెప్షన్ టేబుల్‌పై ఉంచి వెళ్లిపోయాడు. బయట బైక్‌పై మరో వ్యక్తి వేచి ఉన్నాడు. అదే సమయంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కూడా ఇలాంటి లేఖను ఏర్పాటు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 16న సీఎం రేవంత్‌రెడ్డి మేడారం పర్యటన సందర్భంగా కూడా మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ వెలుగుచూడటంతో ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఫుటేజ్, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. నిందితుల కదలికలను గుర్తించి వారి ఆచూకీని తెలుసుకున్నారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు బండ మధు సోషల్ మీడియాలో ప్రచారం, ఫాలోవర్లు, వ్యూస్ పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ లేఖలు ఏర్పాటు చేసినట్లు తేలింది. మేడారం ఘటనకు ఆశించిన స్థాయిలో ప్రచారం రాకపోవడంతో తూప్రాన్‌లో మరోసారి ఇలాంటి చర్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఎ ఐ సహాయంతో లేఖను రూపొందించి, మార్పులు చేసి మూడు లేఖలను సిద్ధం చేసినట్లు ఎస్పీ తెలిపారు. వాటిపై 'ALEXENDAR APTH', 'గణపతి అన్న' పేర్లతో పాటు కొడవలి, సుత్తి గుర్తులను ఉంచారు. 21న అర్ధరాత్రి మధు, శ్రీధర్ బైక్‌పై తూప్రాన్‌కు వచ్చి ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద లేఖతో కూడిన ఎర్ర వస్త్రాన్ని కట్టారు. అనంతరం మధు మాస్క్, రెయిన్‌కోట్ ధరించి పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లి లేఖను టేబుల్‌పై ఉంచి మొబైల్ ఫోన్‌లో వీడియో చిత్రీకరించాడు. అనంతరం ఫొటోలు, వీడియోలను సన్నిహితులకు పంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల ఆచూకీపై అందిన సమాచారంతో గురువారము సాయంత్రం సుమారు 07:00 గంటలకు నాగులపల్లి బ్రిడ్జి వద్ద ఇద్దరినీ అరెస్టు చేశారు. అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ ఐపీఎస్ పర్యవేక్షణలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ నేతృత్వంలో ఎస్ఐ గంగరాజు, ప్రత్యేక బృందం, ఐటీ కోర్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. కేసును తక్కువ సమయంలో ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పెన్షన్ దరఖాస్తుదారుల వెరిఫికేషన్ కొనసాగింపు





**-అవసరమైన వివరాలు, పత్రాలు అందజేసి సహకరించాలి**
**-ఏఈఓ సాయి వర్మ**

**నంగునూరు, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘణపూర్ గ్రామంలో వివిధ రకాల సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి అర్హతలను నిర్ధారించే ప్రక్రియను చేపడుతున్నారు. వెరిఫికేషన్‌లో భాగంగా దరఖాస్తుదారుల వ్యక్తిగత వివరాలు, సమర్పించిన పత్రాలు, కుటుంబ పరిస్థితులు, పెన్షన్‌కు సంబంధించిన అర్హత అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని అర్హులైన వారిని గుర్తించేందుకు వివరాల సేకరణ, ధ్రువీకరణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ అధికారి ఏఈఓ సాయి వర్మ మాట్లాడుతూ.. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ వెరిఫికేషన్ సమయంలో అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అధికారులు అడిగే వివరాలను స్పష్టంగా అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వెరిఫికేషన్ సమయంలో దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి సరైన సమాచారం అందిస్తే ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పెన్షన్ దరఖాస్తుదారులు వెరిఫికేషన్‌కు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఏఈఓ సాయి వర్మ సూచించారు. అర్హత నిర్ధారణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# “జీడిమెట్ల.. ఇక్కడ బతుకుడెట్ల”



-పరిశ్రమల పొగతో గాలి కలుషితం..
-వ్యర్థాలతో భూగర్భజలం విషతుల్యం!
-కాలుష్య కేంద్రమైన పారిశ్రామిక ప్రాంతం చుట్టూ నివాస ప్రాంతాలు..
-ప్రజల ఆరోగ్యంపై పెరుగుతున్న ఆందోళన
-పొగ, దుర్వాసన, దుమ్ము ఒకవైపు..కలుషిత నీరు మరోవైపు..
-నాణ్యమైన గాలి, స్వచ్ఛమైన నీరు ఎక్కడ?

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25:
ఒకప్పుడు నగరానికి దూరంగా ఉన్న పారిశ్రామిక ప్రాంతం.. ఇప్పుడు జనావాసాల మధ్యలోకి పరిశ్రమలు, పరిశ్రమల మధ్యలోకి జనావాసాలు వచ్చేశాయి. ఫ్యాక్టరీల నుంచి వెలువడే పొగ, వాహనాల కాలుష్యం, రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, చెత్త దహనం, పారిశ్రామిక వ్యర్థాలు.. ఇవన్నీ కలిసి జీడిమెట్ల పరిసరాల్లో పర్యావరణంపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గాలి, నీటి నాణ్యతపై జరిగిన శాస్త్రీయ అధ్యయనాలు కూడా పలు ఆందోళనకర అంశాలను ప్రస్తావించాయి. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం హైదరాబాద్‌లోని ప్రధాన పారిశ్రామిక ప్రాంతాల్లో ఒకటి. యంత్ర పరికరాలు, ఔషధాల తయారీ, భారీ స్థాయి ఔషధ ఉత్పత్తులు, రసాయనాలు, ఉక్కు, బ్యాటరీలు, విద్యుత్ పరికరాలు, వస్త్ర పరిశ్రమలు తదితర రంగాలకు చెందిన పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి. 2023లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం సుమారు 5.6 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఆరు దశల్లో విస్తరించి ఉంది.

**పొగ నిండిన.. కాలుష్యం ఎంతమేరకు?**
జీడిమెట్లలో ప్రజల ప్రధాన ఫిర్యాదుల్లో ఒకటి గాలిలోకి వెలువడుతున్న పొగ, దుర్వాసన. పరిశ్రమల కార్యకలాపాలతో పాటు భారీ వాహనాల రాకపోకలు, రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, కొన్ని ప్రాంతాల్లో చెత్త లేదా ఇతర వ్యర్థాలను కాల్చడం వంటి అంశాలు కూడా గాలి నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. 2026 ఆగస్టులో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతానికి సమీపంలోని కొంపల్లిలోని కొన్ని నివాస కాలనీల ప్రజలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫ్యాక్టరీల పొగతో పాటు చెత్త, టైర్లు కాల్చడం, దుమ్ము, వాహన కాలుష్యం, దుర్వాసన వంటి సమస్యలను వారు ప్రస్తావించారు. సూక్ష్మ ధూళికణాలు, ముఖ్యంగా పీఎం-2.5, పీఎం-10, నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్, అస్థిర సేంద్రియ సమ్మేళనాలు వంటి కాలుష్యకారకాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం స్థానికుల ఆరోపణలకే పరిమితం కాలేదు. హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్వహించిన ఇటీవలి కాలుష్య మూలాల వాటా విశ్లేషణ అధ్యయనంలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాన్ని కూడా పరిశీలనా ప్రాంతంగా చేర్చారు. ఆ అధ్యయనం ప్రకారం పరిశ్రమలు పీఎం-10, అస్థిర సేంద్రియ సమ్మేళనాలు, సల్ఫర్ డయాక్సైడ్ వంటి కాలుష్యకారకాల ఉద్గారాల్లో ముఖ్యమైన వనరులుగా గుర్తించబడ్డాయి.
అయితే ఈ శాతాలు మొత్తం హైదరాబాద్--ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతానికి సంబంధించిన కాలుష్య మూలాల విశ్లేషణ ఫలితాలు మాత్రమే. వాటిని జీడిమెట్లలో నమోదైన ప్రత్యక్ష గాలి నాణ్యత సూచీగా భావించకూడదు.

**ఇక్కడ వీస్తున్న గాలి నాణ్యతకు కొలమానం ఏమిటి?**
గాలిలో కాలుష్యం ఉందా లేదా అన్నది కేవలం కంటికి కనిపించే పొగ ఆధారంగా నిర్ణయించలేం. గాలిలోని పీఎం-10, పీఎం-2.5, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ఓజోన్ వంటి కాలుష్యకారకాల సాంద్రతను శాస్త్రీయ పరికరాలతో కొలవాలి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన జాతీయ పరిసర గాలి నాణ్యత ప్రమాణాల ప్రకారం పారిశ్రామిక, నివాస, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక సగటు పీఎం-10 పరిమితి 60 మైక్రోగ్రాములు/ఘన మీటర్, పీఎం-2.5 పరిమితి 40 మైక్రోగ్రాములు/ఘన మీటర్గా ఉంది. 24 గంటల సగటుకు పీఎం-10 పరిమితి 100 మైక్రోగ్రాములు/ఘన మీటర్, పీఎం-2.5 పరిమితి 60 మైక్రోగ్రాములు/ఘన మీటర్గా ఉంది. సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ తదితరాలకు కూడా నిర్దిష్ట పరిమితులు ఉన్నాయి. అందువల్ల జీడిమెట్లలో అసలు సమస్య ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవాలంటే ఒక్కరోజు కొలత సరిపోదు. నిరంతర పర్యవేక్షణ అవసరం. పరిశ్రమల సమీపంలో, నివాస కాలనీల్లో, పాఠశాలల వద్ద, ప్రధాన రహదారుల వద్ద వేర్వేరుగా గాలి నాణ్యతను కొలిస్తేనే ప్రజలు పీలుస్తున్న గాలి నాణ్యత ఎలా ఉందో స్పష్టమవుతుంది.

**పొగతోపాటు కనిపించని కాలుష్య కారకాలు..!**
ఫ్యాక్టరీ నుంచి వచ్చే పొగలో కంటికి కనిపించే దుమ్ము మాత్రమే ఉండదు. పరిశ్రమ స్వభావాన్ని బట్టి వాయువులు, సూక్ష్మ కణాలు, అస్థిర సేంద్రియ సమ్మేళనాలు వంటి కాలుష్యకారకాలు విడుదలయ్యే అవకాశం ఉంటుంది. పీఎం-2.5 వంటి అత్యంత సూక్ష్మ కణాలు శ్వాసకోశంలోకి లోతుగా చేరగలవు. సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు వంటి వాయువులు శ్వాసకోశాన్ని ప్రభావితం చేయగలవు. అస్థిర సేంద్రియ సమ్మేళనాలు కొన్ని పారిశ్రామిక ప్రక్రియల్లో, ద్రావకాలు, రంగులు, రసాయన ప్రక్రియల ద్వారా ఉత్పన్నమవుతాయి. అందువల్ల పరిశ్రమల ఉద్గారాలను పరిశ్రమ రకాన్ని బట్టి విడివిడిగా పర్యవేక్షించడం అవసరం. “పొగ కనిపించడం లేదు కాబట్టి గాలి శుభ్రంగా ఉంది” అనుకోవడం



ఎంత తప్పో.. “పొగ కనిపిస్తోంది కాబట్టి కాలుష్య పరిమితి దాటింది” అని చెప్పడం కూడా శాస్త్రీయంగా సరైనది కాదు. కొలతలే అసలు ఆధారం.

**జీడిమెట్లలో పొల్యూషన్ తో నిండిన నీరు.. తాగేదెలా?**
గాలి తర్వాత మరో తీవ్రమైన అంశం భూగర్భజల కాలుష్యం. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో భూగర్భజల నాణ్యతపై 2023లో నిర్వహించిన అధ్యయనంలో పారిశ్రామిక ప్రాంతంలోని 15 బోర్‌వెల్, చేతి పంపుల నీటి నమూనాలు, పరిసర ప్రాంతంలోని మరో రెండు నమూనాలను పరిశీలించారు. నీటి ఆమ్లత్వం--క్షారత్వం, మొత్తం కరిగిన ఘన పదార్థాలు, కాఠిన్యం, క్షారత్వం, క్లోరైడ్, నైట్రేట్, సల్ఫేట్‌తో పాటు ఆర్సెనిక్, క్రోమియం, సీసం, పాదరసం, కాడ్మియం వంటి భారీ లోహాలను కూడా పరీక్షించారు. అధ్యయనం ప్రకారం పారిశ్రామిక ప్రాంతంలో సేకరించిన భూగర్భజల నమూనాల్లో అనేక భౌతిక--రసాయనిక ప్రమాణాలు, కొన్ని భారీ లోహాల సాంద్రతలు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2011 మార్గదర్శకాలతో పోలిస్తే ఎక్కువగా నమోదయ్యాయి. పరిసర ప్రాంతాల నమూనాలతో పోలిస్తే పారిశ్రామిక ప్రాంతంలో ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు పేర్కొన్నారు. మరో ముఖ్యమైన విషయం.. కేంద్ర భూగర్భజల మండలి హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాలపై చేసిన అధ్యయనాల్లో జీడిమెట్లతో పాటు ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో భూగర్భజలాల్లో భారీ లోహాల ఉనికిని గుర్తించింది. జీడిమెట్లలో సీసం, నికెల్, జింక్, కాడ్మియం గుర్తించబడ్డాయని, కొన్ని నమూనాల్లో సీసం, కాడ్మియం అనుమతించదగిన పరిమితులను మించినట్లు నివేదిక పేర్కొంది.

**నీరు రంగు చూసి కాదు.. ప్రయోగశాలలో పరీక్షించి తాగాలి**
బోర్ నీరు తెల్లగా ఉంటే మంచినీరు.. రంగు లేకపోతే స్వచ్ఛమైన నీరు అనే భావన తప్పు. కొన్ని రసాయనాలు, భారీ లోహాలు కంటికి కనిపించకపోవచ్చు. భారతీయ ప్రమాణాల సంస్థ ఆధారిత తాగునీటి ప్రమాణాల్లో నీటి ఆమ్లత్వం--క్షారత్వం 6.5 నుంచి 8.5, మొత్తం కరిగిన ఘన పదార్థాలు 500 మిల్లీగ్రాములు/లీటర్, నైట్రేట్ 45 మిల్లీగ్రాములు/లీటర్, ఆర్సెనిక్ 0.01 మిల్లీగ్రాములు/లీటర్ వంటి నాణ్యత ప్రమాణాలు ఉన్నాయి. ఇ.కోలి, ఇతర మల కాలుష్య బ్యాక్టీరియాలు తాగునీటిలో ఉండకూడదు. అందుకే జీడిమెట్ల, చింతల్, షాపూర్‌నగర్, సూరారం, పరిసర కాలనీల్లో బోర్‌వెల్ నీటిని కేవలం సాధారణ మొత్తం కరిగిన ఘన పదార్థాల కొలత పరికరంతో పరీక్షించడం కాకుండా.. పూర్తి రసాయనిక, సూక్ష్మజీవ, భారీ లోహాల పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

**నిలిచిపోయిన మురుగు.. భూగర్భంలోకి ఇంకుతున్న కాలుష్యం?**
పారిశ్రామిక ప్రాంతాల్లో మరో ప్రమాదం మురుగు కాలువలు, తెరిచి ఉన్న డ్రైన్లు, నిలిచిపోయిన నీరు. కాలువల్లో పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు, చెత్త కలిసి నిలిచిపోయినప్పుడు దుర్వాసన మాత్రమే కాదు.. ఆ నీటిలోని కొన్ని రసాయనాలు నేలలోకి ఇంకే అవకాశం ఉంటుంది. నేల స్వభావం, భూగర్భ నిర్మాణం, వర్షపాతం, వ్యర్థాల రకం, లీకేజీ పరిమాణం వంటి అంశాలపై ఆధారపడి కాలుష్యకారకాలు భూగర్భజల వ్యవస్థను ప్రభావితం చేయవచ్చు. అందుకే “ఫ్యాక్టరీ నుంచి వ్యర్థం బయటకు రాలేదు” అనే ఒక్క సమాధానం సరిపోదు. పరిశ్రమ ప్రాంగణం నుంచి వ్యర్థం ఎక్కడికి వెళ్తోంది? శుద్ధి కేంద్రం పనిచేస్తుందా? శుద్ధి చేసిన నీటి నాణ్యత ఏమిటి? డ్రైనేజీకి చేరుతున్న నీటిలో ఏ రసాయనాలు ఉన్నాయి? అనే ప్రశ్నలకు శాస్త్రీయ పరీక్షలే సమాధానం చెప్పాలి.

**స్థానిక ప్రజల సమస్య ఒక్కటే.. ఆరోగ్య విషయంలో భయం**
గాలి, నీరు, నేల.. ఈ మూడు ఒకదానితో ఒకటి అనుసంధానమైన పర్యావరణ వ్యవస్థలు. కాలుష్యానికి గురైన గాలి వల్ల కళ్ల మంట, గొంతు ఇబ్బంది, దగ్గు, శ్వాసలో ఇబ్బంది వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలికంగా కొన్ని వాయు కాలుష్యకారకాలకు ఎక్కువగా గురికావడం శ్వాసకోశ, హృదయ సంబంధిత ఆరోగ్య ప్రమాదాలతో ముడిపడి ఉంటుంది. అయితే జీడిమెట్లలో ఒక వ్యక్తికి వచ్చిన ప్రతి ఆరోగ్య సమస్యకు పరిశ్రమలే కారణమని నిర్ధారించాలంటే వైద్య, పర్యావరణ, జనాభా ఆరోగ్య సంబంధిత శాస్త్రీయ అధ్యయనం అవసరం. అందుకే ఆరోపణలకంటే ముఖ్యంగా ప్రభుత్వం చేయాల్సింది ప్రాంతస్థాయి ఆరోగ్య సర్వే నిర్వహించడం.

**పిల్లలు, వృద్ధుల పరిస్థితి ఏమిటి?**
పారిశ్రామిక ప్రాంతాలకు దగ్గరగా పాఠశాలలు, ఇళ్లు, ఆసుపత్రులు, వాణిజ్య సంస్థలు పెరిగితే పర్యావరణ పర్యవేక్షణ మరింత కీలకమవుతుంది. పిల్లలు, వృద్ధులు, ఇప్పటికే శ్వాసకోశ సమస్యలున్న వ్యక్తులు వాయు కాలుష్యానికి సంబంధించి ప్రత్యేక జాగ్రత్త అవసరమయ్యే వర్గాలుగా పరిగణించబడతారు. జీడిమెట్ల పరిసరాల్లో పాఠశాలలు, నివాస ప్రాంతాలు, పరిశ్రమల గేట్లు, ప్రధాన



రహదారులు వంటి ప్రదేశాల్లో గాలి నాణ్యతను వేర్వేరుగా నమోదు చేస్తే కాలుష్యం ఎక్కడ ఎక్కువగా ఉందో గుర్తించవచ్చు.

**కేవలం పరిశ్రమలనే నిందిస్తే సమస్య పరిష్కారం కాదు**
జీడిమెట్ల కాలుష్యాన్ని పరిశీలించేటప్పుడు ఒక విషయం స్పష్టంగా ఉండాలి. కాలుష్యానికి ఒకే కారణం ఉండకపోవచ్చు. పరిశ్రమల ఉద్గారాలు ం వాహనాల పొగ ం రోడ్డు దుమ్ము ం చెత్త దహనం ం నిర్మాణ కార్యకలాపాలు ం మురుగునీరు ం పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ లోపాలు ఇవన్నీ కలిసే ప్రాంతీయ పర్యావరణ నాణ్యతను ప్రభావితం చేయవచ్చు. అందువల్ల ప్రతి కాలుష్య మూలాన్ని శాస్త్రీయంగా గుర్తించి, దానికి తగ్గ నియంత్రణ చర్యలు తీసుకోవాలి. అధికారులు చేయాల్సిందేమిటి?

**1), 24 గంటల గాలి నాణ్యత పర్యవేక్షణ.**
జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో పీఎం-10, పీఎం-2.5, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ఓజోన్, అస్థిర సేంద్రియ సమ్మేళనాలు తదితర కాలుష్యకారకాల నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి.

**2), పరిశ్రమల వారీగా ఉద్గారాల తనిఖీ.**
ప్రతి పరిశ్రమకు అనుమతించిన ఉద్గార పరిమితులు, వాస్తవ ఉద్గారాలు, కాలుష్య నియంత్రణ పరికరాలు, వడపోత పరికరాల పనితీరును తనిఖీ చేయాలి.

**3), భూగర్భజలాల ప్రత్యేక సర్వే**
జీడిమెట్లలోని బోర్‌వెల్లను మాత్రమే కాకుండా పారిశ్రామిక ప్రాంతం నుంచి బయటకు వెళ్లే దిశలో కూడా నమూనాలు సేకరించి సీసం, కాడ్మియం, క్రోమియం, ఆర్సెనిక్, పాదరసం, నికెల్, జింక్ తదితరాలను పరీక్షించాలి.

**4), డ్రైనేజీలపై నిఘా..!!**
తెరిచి ఉన్న డ్రైన్లలోకి పారిశ్రామిక వ్యర్థాలు చేరుతున్నాయా? మురుగునీటిని శుద్ధి చేస్తున్నారా? శుద్ధి చేసిన నీటి నాణ్యత ఎలా ఉంది? అనేది తనిఖీ చేయాలి.

**5), ప్రజలకు నీటి పరీక్షలు..**
పరిసర కాలనీల్లో బోర్‌వెల్ నీటిని అధికారిక ప్రయోగశాలల్లో ఉచితంగా పరీక్షించే కార్యక్రమం చేపట్టాలి.

**6), ఆరోగ్య సర్వే**
కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి శ్వాసకోశ సమస్యలు, చర్మ సమస్యలు తదితరాలపై ప్రాంతస్థాయి సమాచారాన్ని సేకరించాలి.

**7), ప్రజలకు సమాచారాన్ని అందుబాటులో ఉంచాలి**
గాలి, నీరు, పరిశ్రమల ఉద్గారాల పరీక్షల ఫలితాలను ప్రజలకు బహిరంగంగా అందుబాటులో ఉంచాలి.

జీడిమెట్లకు కావాల్సింది అభివృద్ధా? ఆరోగ్యమా?
పరిశ్రమలు లేకుండా నగరాభివృద్ధి సాధ్యం కాదు. పరిశ్రమలు ఉపాధి కల్పిస్తాయి. ఆర్థిక వ్యవస్థకు తోడ్పడతాయి. కానీ పరిశ్రమల అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం రెండూ కలిసి నడవాల్సిందే.
పరిశ్రమలు ఉండాలి.. కానీ కాలుష్య నియంత్రణతో ఉండాలి.
ఉపాధి ఉండాలి.. కానీ ప్రజల ఆరోగ్యానికి ముప్పు లేకుండా ఉండాలి.
ఫ్యాక్టరీలు నడవాలి.. కానీ వ్యర్థాలు కాలువల్లోకి చేరకూడదు.
పరిశ్రమల నుంచి ఉత్పత్తి రావాలి.. కానీ ప్రజల ఊపిరిలోకి కాలుష్యం చేరకూడదు.
బోర్‌వెల్లు ఉండాలి.. కానీ వాటి నీటిలో ప్రమాదకరమైన లోహాలు ఉండకూడదు.
ఇది పరిశ్రమలకు వ్యతిరేకమైన ప్రశ్న కాదు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, సురక్షితమైన నీరు, ఆరోగ్యకరమైన వాతావరణం కావాలనే ప్రశ్న.
చివరికి ఒక్కటే ప్రశ్న..
జీడిమెట్లలో పరిశ్రమలు ఎన్ని ఉన్నాయి?
వాటి నుంచి వెలువడే కాలుష్యాన్ని ఎంతవరకు కొలుస్తున్నారు?
ప్రజలు పీలుస్తున్న గాలి నాణ్యత ఎంత?
బోర్‌వెల్ నీటిలో ఏ రసాయనాలు ఉన్నాయి?
డ్రైనేజీల్లో ప్రవహిస్తున్న నీటిలో ఏముంది?
కాలుష్య నియంత్రణ పరికరాలు పరిశ్రమల్లో సక్రమంగా పనిచేస్తున్నాయా?
ప్రజల ఆరోగ్యంపై సమగ్ర అధ్యయనం ఎప్పుడు జరిగింది?
పరీక్షల ఫలితాలను ప్రజలకు ఎప్పుడు వెల్లడిస్తారు?
పశ్నలు ఎన్నో.. సమాధానాలు మాత్రం శాస్త్రీయ డేటాతో రావాలి.
జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధికి చిహ్నమా?
లేక కాలుష్యంతో సహజీవనం చేయాల్సిన పరిస్థితికి చిహ్నమా?
ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం అధికారుల చర్యల్లోనే కనిపించాలి.

తెలంగాణ పత్రిక



# నేడే మెదక్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం

**-ఉదయం 9:30 గంటలకు మెదక్ మార్కెట్ యార్డులో ప్రారంభోత్సవం**

**-మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని 11 మండలాల పరిధిలో 395 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 29,183 మంది విద్యార్థులకు లబ్ధి**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25,




తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా మెదక్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను శనివారం, సెప్టెంబర్ 26, 2026న ఉదయం 9:30 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌ను పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి లభించిన విశేష స్పందనతో మధిర, మంథని, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో కూడా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు. ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా మెదక్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సిద్ధం చేశారు. ఈ కిచెన్ ద్వారా మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 11 మండలాల పరిధిలో 395 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 29,183 మంది విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందించనున్నారు. విద్యార్థులకు సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (చీ×చీ) సహకారంతో మెనూను రూపొందించారు.

**అల్పాహార మెనూ:**

- **ఇడ్లీ -- సాంబార్**
- **పూరి -- ఆలూ కుర్మా**
- **దోశ -- చట్నీ**
- **ఉప్మా -- చట్నీ**
- **మిల్లెట్ ఇడ్లీ -- సాంబార్**
- **బోండా -- చట్నీ**

ప్రతిరోజూ వివిధ రకాల అల్పాహారాన్ని అందించడంతో పాటు, విద్యార్థులకు రోజు విడిచి రోజు వేడి పాలను కూడా అందించనున్నారు. ఉదయం పూట పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠశాల హాజరు మెరుగుపడేలా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయనున్నారు. విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా, ఆరోగ్యకరమైన అల్పాహారంతో ఉత్సాహంగా చదువుపై దృష్టి సారించేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.




## వీరనారి ఐలమ్మ 131 వ జయంతి కార్యక్రమానికి కన్వీనర్ గా ఎంపికైన మాడరాజు యాకన్న

పాలకుర్తి సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసింది .తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన మాడరాజు యాకన్నను నియమించింది. ఈ సందర్భంగా మాడరాజు యాకన్నాహ మాట్లాడుతూ.. నామీద నమ్మకంతో వీరానారి ఐలమ్మ 131 జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా నియమించి నందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి , రజక కార్పొరేషన్ చైర్మన్ దాసరాజు అజయ్ కుమార్ కి ,ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేతురీ వెంకటేశంకి ఉద్యమ నేత గంపల శ్రీనివాస్ కి, కల్లెట్ల పెల్లి వెంకట్ కి మాడరాజు యాకన్నా ధన్యవాదాలు తెలిపారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం







**-ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.**

**-మంత్రి సీతక్క**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 25:

పల్లెలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. శుక్రవారం మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో మంత్రి అనసూయ సీతక్క, రూరల్ డెవలమెంట్ ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి ఐ ఫ్ ఎస్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. 'స్వచ్ఛత హి సేవ' పక్షోత్సవాల్లో భాగంగా చేపట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో మంత్రి సీతక్క మొక్కను నాటారు. పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. నిత్యం గ్రామాల పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను మంత్రి ఘనంగా సన్మానించారు. కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె, మాస్కులు, గ్లౌజులతో కూడిన పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ అడవులు, పచ్చదనం కారణంగానే ములుగు జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ప్రకృతే మానవాళికి, జీవరాశులకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా దూరం చేయాలని పిలుపునిచ్చారు.

**పరిశుభ్రతను పాటిద్దాం.. పచ్చదనాన్ని పెంచుదాం..**

ఆరోగ్యాన్ని కాపాడుకుందామని మంత్రి పేర్కొన్నారు. 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులతో పాటు ప్రజలంతా శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి సూచించారు. శారీరక శ్రమతోనే ఆరోగ్యంగా, దృఢంగా ఉండగలమని తెలిపారు. ఎండ, వాన, చలిని తట్టుకుంటూ కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని, ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంచి విద్యార్థులుగా ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ వెంకయ్య, డి ఆర్ డి ఓ రవీందర్, యం పి ఓ రహీం, ఏ పి డి, స్వచ్ఛ భారత్ మిషన్ డిస్టిక్ కో ఆర్డినేటర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చాలలో ఘనంగా గణేశుడి నిమజ్జనం

**-మొదటి లడ్డు 49,500 దక్కించుకున్న అల్లం మల్లయ్య**

**-రెండవ లడ్డు రూ.26,000 దక్కించుకున్న గంజి పెంటయ్య**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 25





కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసింది. ప్రతిష్ఠించిన గణనాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలంలో మార్చాల గ్రామానికి చెందిన అల్లం మల్లయ్య రూ.49,500కు మొదటి లడ్డూను దక్కించుకున్నారు. అలాగే రెండవ లడ్డూను గంజి పెంటయ్య రూ.26,000కు దక్కించుకున్నారు. అనంతరం ప్రగతి యువజన సంఘం సభ్యులు, గ్రామస్థులు భారీగా పాల్గొని గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో గణపతి నామస్మరణ చేస్తూ నిమజ్జన వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ముగియడంతో నిర్వాహకులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# విశ్వవేదికపై విరాజిల్లుతున్న ప్రపంచ వారసత్వ రామప్ప దేవాలయం







**-మంత్రి సీతక్క**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 25:

కాకతీయుల శిల్పకళా వైభవం, పచ్చని అడవులు, సెలయేళ్లు, జలపాతాలు, గుట్టలు, వాగులతో ప్రకృతి వర్ణశోభకు ములుగు జిల్లా నిలయంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం పాలంపేట ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఆవరణలో వరల్డ్ టూరిజం డే--2026ను పురస్కరించుకొని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన హెరిటేజ్ వాక్స్, తెలంగాణ దర్శిని, కాంపిటీషన్స్, కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. గొల్లల గుడి నుంచి రామప్ప దేవాలయం వరకు నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు. 2026 వరల్డ్ టూరిజం దేను "డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం" అనే థీమ్‌తో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు, విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పౌర సంబంధాల శాఖ సంస్కృతిక కళాసారధి కళాకారుల బృందం గేయాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ 13వ శతాబ్దంలో నిర్మితమైన రామప్ప దేవాలయం కాకతీయుల కళా సంపదకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శతాబ్దాలుగా తరతరాలకు అందుతున్న ఈ అపురూప వారసత్వ సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన ములుగు జిల్లాలో పచ్చని అడవులు, అందమైన చెట్లు, గుట్టలు, సెలయేళ్లు, వాగులు, వన్యప్రాణులతో అపారమైన ప్రకృతి సంపద ఉందన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు. చారిత్రక కట్టడాలు, ప్రకృతి సంపదను పూర్వీకులు అందించిన వారసత్వంగానే కాకుండా భావితరాలకు తిరిగి అందించాల్సిన విలువైన ఆస్తిగా భావించాలని మంత్రి సూచించారు. పర్యావరణం, చరిత్ర పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. పర్యాటక రంగంలో ములుగు జిల్లాకు పురస్కారం లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కాంపిటీషన్స్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చల్వాయి టీజీఎంఎస్‌కు చెందిన డి. శ్రీజ బృందం ప్రథమ బహుమతి, దేవగిరిపట్నం తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాలకు చెందిన ఆర్. శ్రీవల్లి ద్వితీయ బహుమతి, గోవిందరావుపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్. మనస్విని, ఎ. శ్రుతి, ఎం. పావలి తృతీయ బహుమతి అందుకున్నారు. మరో విభాగంలో గోవిందరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.డి. యాస్మిన్ విజేతగా, మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కె. దిలీప్ రన్నరప్‌గా నిలిచారు. తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన రంజిత్, రుత్విక్ ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, టూరిజం నోడల్ అధికారి ధర్మ నాయక్, స్థానిక సర్పంచ్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25:

యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మలో పిస్తా హౌస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ వేరా సెలూన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు సెలూన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. నేటి పరిస్థితుల్లో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమ నైపుణ్యాలకు అనుగుణంగా స్వయం ఉపాధి రంగంలో అవకాశాలను సృష్టించుకోవాలని



సూచించారు. చిన్న వ్యాపారాలతో ప్రారంభించి క్రమంగా వాటిని అభివృద్ధి చేసుకుంటే ఆర్థికంగా స్థిరపడటంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న యువతను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సాయి యాదవ్, గోపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మురళి యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి కోల్తుర్ మల్లేష్ ముదిరాజ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేష్



యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు నల్తూరి కృష్ణ, ఈ. శ్రీనివాస్, దుండిగల్ సర్కిల్ బీసీ శాఖ అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్‌రెడ్డి, ధర్మారెడ్డి, వేణుగౌడ్, బిక్షపతి గౌడ్, బైండ్ల గోపాల్, బసెట్టిగారి వేణు, మల్లేష్, బొంగునూరి విష్ణువర్ధన్‌రెడ్డి, దారా మహేష్, సెలూన్ నిర్వాహకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన





- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్డిఎఫ్ నిధులు 10 లక్షలతో నూతనంగా నిర్మించిన నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘంలో అదనపు కార్యాలయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రూ.235 కోట్లతో 400కు పైగా పడకల సామర్థ్యంతో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నాయి బ్రాహ్మణుల సెలూన్ లకు ఉచిత విద్యుత్‌తో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ సంఘం అధ్యక్షుడు పెండెం మహేందర్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూమల రాజ్ కుమార్ కౌన్సిలర్ రాచర్ల విజయ్ మానాల కిషన్ ఎనగందుల శ్రవణ్ రాకేష్ మ్యానపురం మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# గ్రామ పంచాయతీ భవనం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా భీమారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజలింగంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని నిర్మాణ నాణ్యతను పరిశీలించి పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం భీమారం గ్రామంలోని నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని



ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి భవనం నాణ్యత మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అనుకూలంగా సురక్షితమైన వాతావరణం కల్పించే విధంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాన్ని పూర్తి



చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి తహసీల్దార్ వసంత ఇంజనీర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 200 న్యాయ స్థానాలకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం. ఏటూరునాగారంలోనే న్యాయస్థానాన్ని ఏర్పాటు చెయ్యాలి. సర్పంచ్ కాకులమర్రి శ్రీలత విజ్ఞప్తి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25:

తెలంగాణ రాష్ట్రంలో న్యాయవ్యవస్థను మరింత విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 200 కొత్త అదనపు జూనియర్ సివిల్ జడ్జి--కమ్--అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టుల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం నేపథ్యంలో ఎటూరునాగారం మండల కేంద్రంలో కొత్త న్యాయస్థానం ఏర్పాటు చేయాలని కోరారు ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను, ఏటూరు నాగారం లోనే న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు ఏటూరునాగారం మండల కేంద్రానికి న్యాయస్థానం మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనేపథ్యంలోఏ టూరు నాగారం వంటి మారుమూల, గిరిజన ప్రాంతాలకు కూడా న్యాయ సేవలను మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్



కాకులమర్రి శ్రీలత తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.ఏటూరునాగారం కేవలం ఒక మండల కేంద్రం మాత్రమే కాకుండా విస్తృతమైన గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు పరిపాలనా కేంద్రంగా ఉంది. మండలంలోని ప్రజలు తమ న్యాయపరమైన వ్యవహారాల కోసం ఇతర ప్రాంతాల్లోని కోర్టులను ఆశ్రయించాల్సి వస్తే ప్రయాణ ఖర్చులు, సమయం, రవాణా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు.అందుకే "న్యాయం ప్రజల వద్దకు రావాలి" అనే సూత్రంతో ఎటూరు నాగారం మండల కేంద్రంలోనే న్యాయస్థానం ఏర్పాటు చేయాలని శ్రీలత కోరుతున్నారు. స్థానిక ంగా కోర్టు అందుబాటులోకి వస్తే ప్రజలకు న్యాయ సలహాలు, కేసుల దాఖలు, విచారణలకు హాజరు వంటి అంశాల్లో ప్రయాణ భారాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో స్థానిక న్యాయవా దులు, న్యాయ సేవా సంస్థలు, సంబంధిత పరిపా లనా వ్యవస్థకు కూడా మరింత సమన్వయం ఏర్పడే అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 200 కొత్త కోర్టుల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, ఈ అవకాశాన్నిఏటూరునాగారం తాడు వాయి మంగపేట కన్నాయిగూడెం వాజేడు వెంకటా పురం మండలాలకు ప్రజలకు ఉపయోగపడే విధంగా మలచాలని కాకులమర్రి శ్రీలత కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కందుల సంధ్యారాణి



తెలంగాణ పత్రిక ఓదెల: 25 సెప్టెంబర్

ఓదెల మండలం అభిడిపల్లె గ్రామానికి చెందిన దొంగల శ్రీకాంత్ యాదవ్ తల్లి దొంగల కొమురమ్మ ఆకస్మికంగా మృతి చెందడంతో, మృతురాలి స్వగ్రామమైన అబిడ్డిపల్లె గ్రామానికి వెళ్లిన మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియపరచిన బీజేపీ రామగుండమ అసెంబ్లీ ఇంచార్జి.. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యకరాలు.కందుల సంధ్యారాణి ఈ సందర్భంగా కొమురమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు.. కార్యకర్తలు. పుల్లూరి పృథ్వీరాజ్ టోట్ల సతీష్ యాదవ్.తీర్తల కుమారుస్వామి .దాత రాకేష్.రాజేంద్ర ప్రసాద్. రాజేష్. రాజు. కృష్ణ. పవన్. కృష్ణ.. శ్రీనివాస్. సదన్.అభిలాష్. విష్ణు. తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి సహాయం



కల్వకుర్తి నియోజకవర్గ సెప్టెంబర్ 25 తెలంగాణ దినపత్రిక డివిజన్ ప్రతినిధి

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిలు విజయ ఇంటి ఫినిషింగ్ కు అవసరమైన సిమెంటు అందించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆయిలు విజయ వారి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు గ్రామ సర్పంచ్ వాన రాశి రాములమ్మ వాన రాశి వెంకటేష్ ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ వార్డు సభ్యులు వట్టేలా శేఖర్ శ్రీశైలం దుబ్బ గణేష్ చీపిరి రమేష్ కటికల తిరుపతయ్య లక్ష్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమన్వయం చేసుకుంటూ

-నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలి

-గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 25 సెప్టెంబర్

గణేష్ నిమజ్జనాల సందర్భంగా మెదక్ పట్టణంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం పర్యటించారు. పట్టణంలోని సున్నితమైన ప్రాంతాలతో పాటు గణేష్ విగ్రహాల శోభాయాత్ర మార్గాలను పరిశీలించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శోభాయాత్ర మార్గాల్లో విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ తీగలు, ఇతర అడ్డంకులను ముందుగానే తొలగించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని, సున్నితమైన ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శోభాయాత్రలో పాల్గొనే నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


# చనిపోయిన కుటుంబానికి మాజీ ఎం ఎల్ ఏ గండ్ర ఆత్మీయ పరామర్శ



జయశంకర్ భూపాలా పల్లిజిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్, 25

జయశంకర్ భూపాలా పల్లి నియోజక వర్గం గణపురం మండలం, లక్ష్మారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే ఎక్కటి సంజీవరెడ్డి మరణించగా వారి ఇంటికి వెళ్ళి, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు ర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన కీ.శే నల్ల రాజిరెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీతారాంపురం గ్రామ వాస్తవ్యులు కి.శే ఓదెల బసవయ్య మరియు రోడ్డు ప్రమాదంలో ఆలయ అర్చకులు కీ.శే సముద్రాల రాకేష్ మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ ఓదాకర్ తలకి శాస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని పరామర్శించి, దైర్యం చెప్పారు.మాజీఎం ఎల్ ఏ వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శిగా విట్టల్ కాంబ్లే

**-విట్టల్ కాంబ్లే ను సన్మానించిన ఎమ్మెల్యే, నాయకులు**



ముధోల్:25సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన విట్టల్ కాంబ్లే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో ఎమ్మెల్యే అయినను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విట్టల్ కాంబ్లే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మండల స్థాయి, జిల్లాస్థాయిలో కష్టపడుతున్నాన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి , సీఎం రేవంత్ రెడ్డి రెండోసారి సీఎం చేసేందుకు కార్యకర్తలతో కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను పేదవారికి చేరేందుకు కష్టపడి పనిచేస్తానని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, డీసీసీ సెక్రెటరీ ఎస్సీ డిపార్ట్మెంట్ గౌతం, ముధోల్ మండల అధ్యక్షులు సాపెవార్ కిష్టయ్య, ఉపాధ్యక్షులు వంశీకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ సాయిరాం, సర్పంచ్ లు ఎజాజుద్దీన్,అరిఫోద్దీన్, కాలేవార్ దిగంబర్, కాంతా రావు,నాయకులు రాంరెడ్డి, సాయినాథ్, శ్రీనివాస్ గౌడ్, మగ్దమ్,రాజారెడ్డి రాజేశ్వర్, నాగేష్, సాయినాథ్, సుధా కర్, మనోరంజన్ గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్యం కార్మికురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రావిచెట్టు సర్పంచ్ బొప్పిడి గోపాల్







కల్వకుర్తి నియోజకవర్గం సెప్టెంబర్ 25
తెలంగాణ దినపత్రిక డివిజన్ ప్రతినిధి

కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన పరిశుద్య కార్మికురాలు బ్యాగరి పెంటమ్మ గురువారం మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న జిల్లా సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షుడు రావి చెడు సర్పంచ్ బొప్పిడి గోపాల్ ఆమె భౌతిక కాయని శుక్రవారం సందర్శించారు మృతదేహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు బాధిత కుటుంబం సభ్యులను పరామర్శించి పగడ సనుభూతి సంతాపం తెలిపారు అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున ఆమె అంత్యక్రియల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందరి యాదయ్య వార్డు సభ్యులు రవికుమార్ అనిల్ భూపతి సరిత గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెల్లాపూర్ లో ఘనంగా గణనాధుని నిమజ్జన వేడుకలు

**-నాలుగు లక్షల 50 వేల రూపాయలకు లడ్డు వేలం పాటలో సొంతం చేసుకున్న నవారి శ్రీనివాస్ రెడ్డి.**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం రామచంద్రపురం మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25



తెల్లాపూర్ లో వైభవంగా గణనాధుని వేడుకలు జరిగాయి తెల్లాపూర్ యువభారత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డువేలం పాటలో లడ్డుని దక్కించుకున్న నవారి శ్రీనివాస్ రెడ్డి నాలుగు లక్షల 50 వేలకు లడ్డూని వేలంలో పాటలో సొంతం చేసుకున్న నవారి శ్రీనివాస్ రెడ్డి. భక్తి భావాన్ని చాటిన భక్తులు గణపతి పప్పా మోరియా మంగళ మూర్తి మోరియా అంటూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. భక్తి గీతాలు మంగళ వాయిద్యాలతో నృత్యాలతో శోభయాత్ర ఉత్సాహభరితంగా సాగింది , యువత మహిళలు చిన్నారులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధునికి భక్తి పూర్వకంగా వీడ్కోలు పలికారు. 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొనసాగిన గణపతి ఉత్సవాలు నిమజ్జనంతో విజయవంతంగా ముగిశాయి గణనాధుని కృపతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. గణనాధుని ఉత్సవాలను,విజయవంతంగా నిర్వహించిన తెల్లాపూర్ యువభారత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన నిర్వహించాలి

**-ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలి**
**-పోరుబాటతో పలు ఉద్యమాలను చేపడతాం**
**-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్,25



దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కల (జనగణన) సేకరణలో ఓబీసీలకు ప్రత్యేక కాలం చేర్చి బీసీ కులగణన చేసే వరకు తమ పోరాటం ఆగదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ జనాభాలో 52 శాతం పైగా ఉన్న బీసీలపై మొసలి కన్నీరు కార్చే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. జనగణనలో కులగణన చేపట్టకపోవడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. పేరుకే ఓబీసీ ప్రధాని తప్ప బీసీలకు ఒరిగింది శూన్యమని దుయ్యబ ట్టారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమా వేశాల్లో ఓబీసీ కాలం పెట్టాలని చేసిన తీర్మానంపై బీజేపీ శాసనసభ పక్ష నేతలు వ్యతిరేకంగా వ్యవహ రించి వాకౌట్ చేయడాన్ని బీసీ ద్రోహంగా మహేందర్ గౌడ్ అభివర్ణించారు. బీసీ కులగణన సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో 'గల్లీ నుండి ఢిల్లీ వరకు' పోరుబాటతో పలు ఉద్యమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందులో భాగంగా అక్టోబర్ 4న పాలమూరు నుంచి "బీసీ కులగణన గర్జన" కార్యక్రమాన్ని చేపట్టి, అక్టోబర్ 8న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో పాటు మేధావులు, ప్రొఫెసర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి జనగణనలో ఓబీసీ కాలంను చేర్చాలని, లేకుంటే దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు. బీసీలంతా ఐక్యతతో ముందుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు.

# దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవలు స్ఫూర్తిదాయకం

**-బీజేపీ నాయకుడు బిక్షపతి యాదవ్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25:



ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త, జనసంఘ్ మాజీ అధ్యక్షుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశ యాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీజేపీ నాయకుడు బిక్షపతి యాదవ్ అన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నిజాంపేట సర్కిల్ పరిధిలోని 275వ డివిజన్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బండారి లేఔట్‌లోని 9బీ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ.. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న సామాన్య కుటుంబంలో జన్మించారని తెలిపా రు. విద్యాభ్యాస సమయంలోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి, అనంతరం పూర్తిస్థాయి కార్యకర్తగా సేవలందించారని పేర్కొన్నారు. 'రాష్ట్రధర్మ', 'పంచజన్య' వంటి పత్రికల ద్వారా జాతీయ భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు జనసంఘ్ ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. అనంతరం జనసంఘ్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహిం చారని గుర్తుచేశారు. భారతీయ తత్వవేత్తగా, సామాజి కవేత్తగా, ఆర్థికవేత్తగా, పాత్రికేయుడిగా, రాజకీయ కార్యకర్తగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. భారతీయ సంస్కృతి, సంప్ర దాయాలు, విలువలను పరిరక్షిస్తూ దేశ అభివృద్ధి దేశీయ అవసరాలకు అనుగుణంగా ఉండాలని ఆయన ప్రతిపాదించారని చెప్పారు. రాజకీయ, ఆర్థిక రంగాల్లో వికేంద్రీకరణతో పాటు సమాజంలోని ప్రతి వ్యక్తికి ఉపాధి, అభివృద్ధి అవకాశాలు అందాలని ఆయన ఆకాంక్షించారని పేర్కొన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని బిక్షపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శి సచిన్, బీజేవైఎం అధ్యక్షుడు ఎన్ఆర్‌కే ముదిరాజ్, సీనియర్ నాయకులు సతీష్, కృష్ణ, విష్ణుదత్, ప్రసాద్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తులిప్స్ హాస్పిటల్ సేవలు విస్తరించాలి

**-ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25:

ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ తులిప్స్ హాస్పిటల్ మరింత అభివృద్ధి చెందాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆకాంక్షించారు. రంగారెడ్డి నగర్ 127వ డివిజన్‌లో ప్రధాన రహదారిపై డాక్టర్ అర్పిత సంజయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తులిప్స్ హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. వైద్య రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యం కృషి చేయాలని సూచించారు. తులిప్స్ హాస్పిటల్ ప్రజలకు





నమ్మకమైన వైద్య సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర సమయాల్లో ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు కాప సుబ్బారెడ్డి, యాదిరెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్‌గౌడ్, బాలు నేత, ఎస్.కె. షకీల్, టింకు గౌడ్, గంజి ఉదయ్, సోను, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి మా లక్ష్యం 8 నెలల పాలన లో గ్రామ అభివృద్ధి అన్ని విధాలు ముందుకు తీసుకెళుతున్న గ్రామ సర్పంచ్ ఉలుకుంద కార్ జగదీష్ కుమార్‌జి

రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహేశ్వరం మండల్ పులి మక్త గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్ జి మాట్లాడుతూ మా గ్రామం ఎనిమిది నెల పాలనలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు చేయడం జరిగింది గుంతల మయమైన రోడ్లకు 50 వేల రూపాయలతో గుంతలు పూడ్చడం జరిగింది రోడ్లపై ఉన్న ముండ్ల కంచెలు తొలగించడం జరిగింది రోడ్డు పై పారుతున్న మురుగునీరు పారకుండా చేయడం జరిగింది అదేవిధంగా గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది గ్రామానికి కొత్త తంబాలు మంజూరు కావడం జరిగింది 100 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ మంజూరు కావడం జరిగింది 20 లక్షల రూపాయలతో గ్రామపంచా యతీ పనులు ప్రారంభించడం






జరుగుతుంది ఎంపీ నిధులు 15 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది అతి తొందరలోనే పనులు ప్రారంభిస్తామని గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్ అన్నారు గ్రామ అభివృద్ధి మా లక్ష్యము అన్నారు

## యువత ఆలోచనలకు ప్రోత్సాహం.. ఖాతాలో వినూత్న కార్యక్రమం







-వినాయక నిమజ్జన వేడుకల్లో లక్కీ డ్రా సందడి
-అక్కోజి సంధ్యకు ఎలక్ట్రిక్ బైక్ బహుమతి
-ఖాతాలో ఘనంగా వినాయక నిమజ్జనం
-యువత ఆన్‌లైన్ బెట్టింగ్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
-వంగ రాజేశ్వర్ రెడ్డి

నంగునూరు, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామంలో నల్ల పోచమ్మ గల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని యువత, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల పోచమ్మ గల్లి యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన వినూత్న లక్కీ డ్రా కార్యక్రమం నిమజ్జన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించేలా ఎలక్ట్రిక్ బైక్‌ను బహుమతిగా ఏర్పాటు చేయడం పట్ల వంగ రాజేశ్వర్ రెడ్డి యువజన సంఘం సభ్యులను అభినందించారు. వంగ రాజేశ్వర్ రెడ్డి లక్కీ డ్రా తీశారు. ఈ డ్రాలో అక్కోజి సంధ్యకు ఎలక్ట్రిక్ బైక్ బహుమతి లభించింది. విజేతను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత సృజనాత్మక ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆన్ లైన్ బెట్టింగ్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. విద్య, క్రీడలు, ఉపాధి, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. యువతలోని ప్రతిభ, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములై ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ వీధి యువజన సంఘం సభ్యులు, ఖాతా నల్ల పోచమ్మ టీం సభ్యులు, యువత, భక్తులు, గ్రామస్థులు, సంతోష్ నగర్ సర్పంచ్, గట్ల మల్యాల మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, మాజీ ఉపసర్పంచ్ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి జిల్లా టాపర్ అమూల్యారెడ్డికి రూ.2 లక్షల నగదు పురస్కారం

-శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల నగదు బహుమతి
-నగదు పురస్కారాన్ని అందించి సన్మానించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

నంగునూరు, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక):

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించినప్పుడు వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపవచ్చని నిరూపించేలా సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పదో తరగతి పరీక్షల్లో 587 మార్కులు సాధించి సిద్దిపేట జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన నంగునూరు మండలం నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అమూల్యారెడ్డిని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అమూల్యా రెడ్డికి రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) నగదు బహుమతి అందజేశారు. విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ బహుమతిని అందించడం విశేషంగా నిలిచింది. అమూల్యారెడ్డి పదో తరగతి పరీక్షల్లో 587 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించడం నర్మేట పాఠశాలకే కాకుండా సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

**అమూల్యా రెడ్డి ప్రతిభకు గవర్నర్ అభినందనలు**

సన్మాన కార్యక్రమంలో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా విద్యార్థిని అమూల్యా రెడ్డిని అభినందించారు. ఆమె సాధించిన ఫలితం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో చదివితే ఉన్నత విజయాలను సాధించవచ్చని సూచించారు.



అమూల్యా రెడ్డి సాధించిన ఈ విజయానికి ఆమె తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అమూల్యా రెడ్డి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అభినందించారు.

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు**

ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థి విజయంలో పాఠశాల ఎంతో కీలకమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గుర్తుచేశారు. అమూల్యారెడ్డి సాధించిన 587 మార్కులు ఆమె వ్యక్తిగత ప్రతిభతో పాటు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిరంతర బోధన, పాఠశాల యాజమాన్య సహకారానికి ప్రతిబింబంగా నిలిచాయని పలువురు పేర్కొన్నారు. నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అమూల్యా రెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించడం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య, సమర్థవంతమైన బోధన, విద్యార్థుల కృషితో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఈ విజయం చాటిచెప్పింది.

**ప్రతిభకు ప్రోత్సాహం అవసరం**

విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు, సన్మానాలు అందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు భవిష్యత్‌లో




మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణ లభిస్తుందని స్పష్టం చేశారు.. అమూల్యారెడ్డికి అందించిన రూ.2 లక్షల నగదు బహుమతి ఆమె భవిష్యత్ విద్యాభ్యాసానికి ఉపయోగపడటంతో పాటు, ఇతర విద్యార్థులకు కూడా ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

**జిల్లా విద్యార్థులకు స్ఫూర్తిదాయక విజయం**

పదో తరగతి వంటి కీలక దశలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన అమూల్యారెడ్డి భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అమూల్యారెడ్డి తల్లిదండ్రులను, జడ్పీహెచ్ఎస్ నర్మేట ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని సాధించిన ఘనత పట్ల నర్మేట గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిభకు ప్రోత్సాహం తోడైతే విజయానికి హద్దులు ఉండవనే సందేశాన్ని అమూల్యారెడ్డి విజయం మరోసారి చాటి చెప్పింది.

## ఆపదలో అండగ నిలుస్తున్న కాద్లూర్ సర్పంచ్ ఎస్తేరు సిద్దు

-భవిష్యత్తులో ఎల్లయ్య కుటుంబానికి అండగా ఉంటా. సర్పంచ్ ఎస్తేరు సిద్దు
-సర్పంచ్ ఎస్తేరు సిద్దును అభినందిస్తున్న గ్రామస్తులు



టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ గ్రామంలో ఎవరు ఏ ఆపదలో ఉన్న తనవంతు సహాయంగా ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారు గ్రామానికి చెందిన మారి గారి ఎల్లయ్య తల్లి ఆకస్మికంగా మరణించిన వార్త తెలుసుకొని వారి కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు భవిష్యత్తులో ఎల్లయ్య కుటుంబానికి ఏ ఇబ్బందులు వచ్చిన అండగా ఉంటానని తెలిపారు గ్రామంలో ఎవరు ఆపదలో ఉన్న ముందుకు సాగుతూ వారికి అండగా ఉంటూ నిలుస్తున్నారు గ్రామంలో నిరుపేదల పెళ్లిళ్లు అయిన బర్త్డే ఫంక్షన్లు అయినా ఎవరైనా చనిపోయిన పేద కుటుంబాలు హాస్పిటల్లో ఉన్న ఎవరైనా ఏ ఆపదలో ఉన్న పార్టీలకతీతంగా తాను ముందు ఉంటు వారికి తన వంతు సహాయం చేస్తున్నారు గ్రామంలో కూడా గ్రామ పెద్దలు సర్పంచ్ ఎస్తేరు సిద్దును గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి నియోజకవర్గ సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక ప్రతినిది

మాడుగుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన చెట్ల పోచమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగిళ్ల గ్రామ సర్పంచ్ సంతోష రాజు గౌడ్ ఉప సర్పంచ్ సత్తయ్య బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సురమళ్ళ సత్తయ్య బండ నరసింహ నాగిళ్ల మహేష్ పల్లెటూరు చంద్రయ్య నేమూరి యాదయ్య వార్డు నెంబర్ చాట్ల లక్ష్మీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మోరపల్లి గ్రామం గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ 30,111 విరాళం



జగిత్యాల, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామంలోని గంగమ్మ తల్లి గుడి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శివుని విగ్రహం ప్రతిష్ఠాపనకు అవసరమైన సహాయంలో భాగంగా మోరపల్లి గ్రామ హిందూ సేన యూత్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులకు రూ 30,111/- చందా రూపకంగా అందజేశారు. ఈ సందర్భంగా హిందూ సేన యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మికత ఐక్యత భక్తి భావాలను పెంపొందించే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూ సేన యూత్ సభ్యులు ముదిరాజ్ సంఘ సభ్యులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ ఆర్ ఆకస్మిక సందర్శన

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక )సెప్టెంబర్, 25

మామునూర్ లోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో జరుగుతున్న ఆన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ఎ×× ను వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ ఆర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా మామునూర్ ఎయిర్ ఫీల్డ్ లోని హ్యాంగర్ వద్ద జరుగుతున్న వాయు సైనిక్ ట్రైనింగ్ ను సందర్శించారు. తదనంతరం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో గాడ్ ఆఫ్ ఆనర్, ఫ్లాగ్ ఏరియా, క్యాడెట్స్ లైన్ ఏరియా, మెడికల్ ఇన్ఫర్మేషన్ రూమ్, కోత్ లను తనిఖీ చేశారు. తదుపరి టీచింగ్ క్లాసెస్ ను పరిశీలించి క్యాడేట్ల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, వారికి ఎన్సిసి యొక్క ప్రాముఖ్యత ఎన్సీసీ లో జాయిన్ కావడం వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశారు. ఈ శిక్షణ వల్ల దేశభక్తి ,క్రమశిక్షణ, బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు,తదుపరి క్యాంపులో ట్రైనింగ్ ఇస్తున్న అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్లు మరియు కేర్ టేకర్ లకు తగు సూచనలు ఇచ్చారు. గ్రూప్ కమాండర్ వెంట క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ డివి సంతోష్ మెహర్, వింగ్ కమాండర్ భాస్కర్ ధనాకే,డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ విజయకుమార్ టి,క్యాంప్ సీనియర్ జెసిఓ సంజయ్ కుమార్ రానా పాల్గొన్నారు.



# ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై సమీక్ష



ఇల్లంతకుంట సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆధ్వర్యంలో వైద్య సేవలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీకాల పంపిణీ కార్యక్రమం, తల్లీబిడ్డల ఆరోగ్య సేవలు, అంటువ్యాధులు కాని దీర్ఘకాలిక వ్యాధుల నివారణ వంటి జాతీయ ఆరోగ్య పథకాల అమలు తీరును పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలని అధికారి సూచించారు. గ్రామాల్లోని గర్భిణీలను ముందుగానే గుర్తించి, వారికి క్రమం తప్పకుండా పరీక్షలు చేసి, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా అవగాహన కల్పించాలని చెప్పారు. టీకాల కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను తొందరగా గుర్తించి, నిరంతరం మందులు అందించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సంపత్ కుమార్, రామకృష్ణ, జీవన జ్యోతి, శాంత, పూల, కార్తీక్ తో పాటు ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## రామాజీపేటలో ఉచిత యూనిఫాం పంపిణీ



ఇల్లంతకుంట సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం రామాజీపేట పాఠశాల విద్యార్థులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత యూనిఫాంలు పంపిణీ చేశారు. సర్పంచ్ చొప్పరి భూమయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అండగా ఉంటామన్నారు, ఈ సందర్భంగా ఉత్తమ గణిత ఉపాధ్యాయునిగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్ శర్మను పాలకవర్గం సన్మానించింది.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్ధన్, వార్డు సభ్యులు ఆంజనేయులు, అశృత, రవి, సాగర్, మౌనిక, లలిత, అలేఖ్య, సెక్రెటరీ సందీప్ పాల్గొన్నారు.

# మనిషిని ఏఐ శాసిస్తుందా

కృత్రిమ మేధస్సు అలియాస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ అత్యంత శక్తివంతంగా మారుతుండటంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోం. మానవ మేధస్సుకు సవాలు విసురుతూ, సమాజ విధివిధానాలను శాసించే స్థాయికి ఏఐ ఎదుగుతుండటంపై అగ్రరాజ్యాల ప్రతినిధులు, ప్రముఖ టెక్ సంస్థల సీఈఓలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి వేకగా జరిగిన పలు కీలక సమావేశాల్లోనూ ఏఐ శరవేగంగా విస్తరిస్తున్న తీరు, భవిష్యత్తులో అది మానవాళి ఉనికికే తెచ్చే ముప్పుపై లోతైన చర్చలు జరిగాయి. మనిషి వర్సెస్ ఏఐ.. భవిష్యత్తులో మనుగడ సాధ్యమేనా? సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మానవాళికి సహాయకారిగా ఉండ్సాన ఏఐ, ఇప్పుడు మనిషికే పోటీగా మారుతుండటం కలవరపెడుతోంది. మునుపెన్నడూ లేని విధంగా ఏఐ సాధిస్తున్న పురోగతి రాబోయే రోజుల్లో మానవ మనుగడనే ప్రశ్నించే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో దేశాల మధ్య పోరాటాల కంటే 'మనిషి వర్సెస్ ఏఐ' అనే సరికొత్త సవాలే ప్రధానంగా నిచే అవకాశం ఉందని గ్లోబల్ టెక్ దిగ్గజాలు స్పష్టం చేస్తున్నారు. ఒక్క నాయకుడు లేదా ఒక్క దేశం ఎదుర్కొనే సమస్య కాదుఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దాటిపోతున్న సరిహద్దులను అరికట్టడం లేదా నియంత్రించడం ఏ ఒక్క ప్రపంచ నాయకుడి వల్లగానీ, ఒక్క దేశం వల్లగానీ సాధ్యపడే పని కాదని అంతర్జాతీయ సమాజం అభిప్రాయపడుతోం. ప్రపంచంలోని ప్రముఖ దేశాల అధినేతలు, టెక్ కంపెనీల నిర్వాహకులు, అంతర్జాతీయ భద్రతా నిపుణులు ఒకే వేకపైకి వచ్చి కఠినమైన నియంత్రణ చర్యలు తీసుకోకపోతే పరిణామాలు ఊహించని విధంగా ఉంటాయని ఐక్యరాజ్యసమితి వేదికగా స్పష్టం చేశారు. గ్లోబల్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ తక్షణ అవసరంఏఐ అభివృద్ధిపై అంతర్జాతీయ స్థాయిలో నిఘా ఉంచేందుకు, దానికి స్పష్టమైన సరిహద్దులు ఫిస్తూ కఠినమైన చట్టాలు తేవాల్సిన అవసరం ఏర్పడిం. ఏఐ ప్రయోగాలను సైనిక, భద్రతా రంగాల్లో వినియోగించడం వల్ల ఎదురయ్యే ముప్పు తీవ్రంగా ఉంటుందని, కాబట్టి ప్రపంచ దేశాలన్నీ ఏకమై సమగ్ర విధానాలను రూపొందించాలని టెక్ దిగ్గజాలు బలంగా డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలందరి సహకారంతోనే నిమజ్జన వేడుకలు ప్రశాంతం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

-ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ మార్గదర్శకత్వంలో నిమజ్జనం దిగ్విజయం

-అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ కృతజ్ఞతలు

-మీడియా మిత్రులకు, పుర ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన పుల్కం రాజు

వేములవాడ, సెప్టెంబర్,25, తెలంగాణ పత్రిక.





వేములవాడ రాజన్న పుణ్యక్షేత్రంలో వినాయక నిమజ్జన మహోత్సవం అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసిందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. శోభాయాత్ర నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి చిన్నపాటి లోటుపాట్లు తలెత్తకుండా వేడుకలను దిగ్విజయం చేసిన పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఆలయ అధికారులకు, సిబ్బందికి ఆయన శుక్రవారం ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక మార్గదర్శకత్వంతో పాటు, జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేలు అందించిన నిరంతర సహకారం, సమర్థవంతమైన పర్యవేక్షణ వల్లే వేడుకలు ప్రశాంతంగా పూర్తయ్యాయని కొనియాడారు. ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ముందస్తుగా సమీక్షలు నిర్వహించి క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలు ఎంతో తోడ్పడ్డాయని పేర్కొన్నారు. గుడి చెరువు, మానేరు తీర ప్రాంతాల వద్ద భక్తులకు, మండప నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ, భారీ క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, రక్షణ బారికేడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. శోభాయాత్ర మార్గాల్లో శాంతిభద్రతల సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా రాత్రింబవళ్లు శ్రమించిన పోలీస్ యంత్రాంగానికి, ఆలయ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వినాయక నిమజ్జన వేడుకల విశేషాలను, భక్తుల సందడిని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, నిమజ్జన మహోత్సవ విజయవంతంలో కీలక పాత్ర పోషించిన ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భక్తులు, గణేశ్ మండప నిర్వాహకులు, పుర ప్రజలు ప్రశాంత వాతావరణంలో బాధ్యతాయుతంగా పాల్గొని ఈ ఆధ్యాత్మిక ఉత్సవాన్ని దిగ్విజయం చేసినందుకు ప్రతి ఒక్కరికీ మున్సిపల్ పాలకవర్గం తరఫున అభినందనలు తెలియజేశారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధ పథకాలకు ప్రాధాన్యం

-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సిఎం సహాయనిధి కళ్యాణలక్ష్మి చెక్కులను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగు నీటి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని వ్యవసాయ ఆధారితమైన ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీటిని అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని తగిన నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గొల్లపల్లి మండలంలోని రంగధాముని పల్లి దీకొండ చెరువును అభివృద్ధి చేసి పెగడపల్లి మండలంలో సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెగడపల్లి మండలంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మండలంలోని అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకొని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. పెగడపల్లి మండలంలోని 39 మంది లబ్ధిదారులకు రూ. 39,04,524 విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 115 మంది లబ్ధిదారులకు రూ. 35 లక్షల 39,500 విలువైన చెక్కులను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి ఒరుగాలి శ్రీనివాస్ సంది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో మహాభోగ్ భండారోకు భారీ ఏర్పాట్లు

-27న జరిగే కార్యక్రమానికి గోర్ సమాజ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి: గోర్ సేన

తాండూరు - తెలంగాణ పత్రిక:



గోర్ సమాజ ప్రజల ఆత్మీయ కలయికకు తాండూర్ వేదిక కానుంది. ఈ నెల 27న నిర్వహించనున్న మహాభోగ్ భండారో కార్యక్రమానికి గోర్ సమాజ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రీయ గోర్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ధనావత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించి గోర్ సమాజ ప్రతినిధులు, యువత, మహిళలు, పెద్దలు సమన్వయంతో ఏర్పాట్లలో భాగస్వాములవుతున్నట్లు తెలిపారు. మహాభోగ్ భండారో సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే గోర్ సమాజ ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని పరస్పరం ఆత్మీయతను పంచుకునే అవకాశం ఉంటుందని రాందాస్ నాయక్ పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను సామాజిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ప్రతి తాండా నుంచి ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి 27న తాండూర్‌కు చేరుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. గోర్ సమాజ సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మీయతను ప్రతిబింబించేలా మహాభోగ్ భండారోను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాందాస్ నాయక్ తెలిపారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. 27న తాండూర్‌లో జరిగే మహాభోగ్ భండారోకు గోర్ సమాజ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి సీతక్క సమీక్షా సమావేశం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,సెప్టెంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఈ నెల 28వ తేదీ సోమవారం కామారెడ్డి వేదికగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క నిర్వహించనున్న సమీక్షా సమావేశం ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన అధికారులతో నిర్వహించనున్న ఈ సమీక్షా సమావేశానికి సంబంధించి వేదిక ఏర్పాట్లు, శాఖల వారీగా నివేదికల సిద్ధం, సమావేశానికి అవసరమైన ఇతర ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంత్రి సమీక్షా సమావేశానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటి పురోగతి, పెండింగ్ అంశాలు, సాధించిన లక్ష్యాలు తదితర వివరాలతో సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రూమ్ నంబర్ 25కు మార్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జెడ్పీ సీఈఓ చందర్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, డీఆర్ఓ పాండు, ఏఓ మసూద్ హైమద్, పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# వైద్య సీటు సాధించిన సరితకు అండగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**-లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 25 (కల్వకుర్తి ప్రతినిధి):**

పేదరికాన్ని ఎదుర్కొంటూ ఎన్నో కష్టాలను అధిగమించి పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించిన వెల్దండకు చెందిన నిరుపేద విద్యార్థిని గుద్దేటి సరితకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జూఖ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండగా నిలిచారు. సరిత వైద్య విద్యను కొనసాగించేందుకు రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. చిన్నతనంలోనే తండ్రి శేఖర్‌ను కోల్పోయిన సరితకు తల్లి అలివేలు దినసరి కూలీగా పనిచేస్తూ చదువుకు అండగా నిలిచారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా సరిత పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించారు. అయితే వైద్య విద్యకు సంబంధించిన ఫీజులు, వసతి, పుస్తకాలు, ఇతర ఖర్చులు కుటుంబానికి భారంగా మారాయి.ఈ విషయం తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పందించి సరితకు ఆర్థిక సహాయం అందించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని, ప్రతిభావంతులైన పేద విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని అన్నారు.సరిత తన వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి మంచి వైద్యురాలిగా ఎదగాలని, ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్య కోసం చేసే సహాయం ఒక కుటుంబానికే కాకుండా ఒక తరం భవిష్యత్తుకు బలాన్నిస్తుందని పేర్కొన్నారు. సరిత తన లక్ష్యాన్ని సాధించే వరకు తన సహకారం, ప్రోత్సాహం కొనసాగుతాయని తెలిపారు. అలాగే మరికొంత మంది దాతలు కూడా ముందుకు వచ్చి సరిత వైద్య విద్యకు సహకరించాలని పిలుపునిచ్చారు.

**కృతజ్ఞతలు తెలిపిన సరిత కుటుంబం....**

తన వైద్య విద్యకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి సరిత, ఆమె తల్లి అలివేలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య విద్యను ఎలా కొనసాగించాలనే ఆందోళనలో ఉన్న సమయంలో ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.తన చదువుకు అండగా నిలిచిన ఈ సహాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని, వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని సరిత భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామచంద్రయ్య, పంతుల నాయక్, శ్రీరాములు, నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పోలే వెంకటేశ్, కృష్ణ, అల్లాజీ, రామాంజనేయులు, శ్రీను నాయక్, చంద్రశేఖర్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**-భూలక్ష్మి చౌరస్తాలో ఘనంగా నిర్వహించిన బీజేపీ మండల శాఖ**

**బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:**

పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి సందర్భంగా బొంరాస్ పేట్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భూలక్ష్మి చౌరస్తా వద్ద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలదండ వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలు, ప్రజా సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న దృక్పథం, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని నాయకులు



స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఆయన ప్రతిపాదించిన ఆలోచనలు ప్రజలకు చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సేవతో పాటు ప్రజా సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమాజంలో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాగరాజు, రాజారెడ్డి, జగదీశ్వర్ సాగర్, సతీష్, అంజి, శివానందన్, మల్లేశ్, రాజు నాయక్, దశరథ్ నాయక్, శ్రీనివాస్, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసి పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలదండలు వేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, సేవలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..

# బై..బై..గణేశా......!

**-వివిధ గణేష్ మండపాల్లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు**

**-కోమటూర్ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన**

**మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 25**

మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులతో ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని వినాయకుడిని ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు కోమటూర్ చెరువు వద్దకు చేరుకుని వినాయక నిమజ్జన కార్యక్రమాల కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన ప్రాంతంలో భక్తుల రాకపోకలు, జనసందోహం నియంత్రణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు, నిమజ్జన ప్రాంతం వద్ద అవసరమైన





సౌకర్యాలు తదితర అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా అధికారులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నిమజ్జన ప్రాంతంలో పరిశుభ్రతను కాపాడాలని పేర్కొన్నారు. ప్రజలు, భక్తులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే రోహిత్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక,వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలోసమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

**-మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి**

**కామారెడ్డి, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిపట్టణం లో అన్నిశాఖల సమన్వయంతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగిశాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. డీజే చప్పుళ్ల లేకుండా డప్పు వాయిద్యాలు, డోలు విన్యాసాలతో భక్తి పారవశ్యంతో కులమతాలకు అతీతంగా పండగ వాతావరణంలో శోభయాత్ర జరిగిందని ఛైర్పర్సన్ కొనియాడారు. నవరాత్రుల ప్రారంభం నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజల సహకారం, వివిధ గణేష్ మండపాల నిర్వాహకుల క్రమశిక్షణ వల్లనే



నిమజ్జనోత్సవం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతమైందన్నారు. నిమజ్జన వేడుకలను పటిష్టంగా నిర్వహించడంలో రాత్రింబవళ్లు శ్రమించిన మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, విద్యుత్ శాఖ అధికారులు, పోలీసు యంత్రాంగానికి, అలాగే సహకరించిన మీడియా మిత్రులకు మున్సిపల్ ఛైర్పర్సన్ పేరుపేరునా ధన్యవాదాలు



తెలిపారు. పట్టణంలో గురువారం రాత్రి 9 గంటల వరకు సుమారు 451 భారీ వినాయక విగ్రహాలు నిమజ్జనం జరిగాయని, అదే విధంగా సుమారు వంద వరకు చిన్న విగ్రహాలు కూడా భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా కామారెడ్డి పట్టణాభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ ఇదే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వ్యాధిగ్రస్త కుక్కలతో ప్రజలకు భయం.. అధికారులు మాత్రం నిద్రలోనా



**తెలంగాణ పత్రిక/ ఓదెల (సెప్టెంబర్ 25)**

వింత వ్యాధితో వీధికుక్కలు విలవిల.. ప్రజల్లో ఆందోళన -- పట్టించుకోని అధికారులు ఓదెల మండలంలోని గ్రామాల్లో వీధికుక్కల సమస్య రోజురోజుకూ తీవ్ర రూపం దాలుస్తోంది. తాజాగా కొన్ని ప్రాంతాల్లో కుక్కలు చర్మవ్యాధులు, ఒంటిపై పుండ్లు, వెంట్రుకలు ఊడిపోవడం వంటి లక్షణాలతో విపరీతమైన దుర్వాసన వ్యాపిస్తూ కనిపిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వ్యాధిగ్రస్త కుక్కలు జనావాసాల్లో స్వైరవిహారం చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కుక్కల బెడదతో ఇప్పటికే చిన్నారులు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి. కుక్కకాటు ద్వారా రేబీస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.

**చర్యలు ఎక్కడ..? హామీలు ఎక్కడ..?**

వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. . వ్యాధిగ్రస్త కుక్కలను వెంటనే గుర్తించి పశువైద్యుల ద్వారా పరీక్షలు చేయించి, అవసరమైన చికిత్స, యాంటీ రేబీస్ టీకాలు, వేసి ప్రజల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "ప్రజలు భయంతో బతకాలా.. అధికారులు మేల్కొనేది ఎప్పుడు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మరొక ప్రమాదకర ఘటన జరిగే వరకు వేచి చూడకుండా అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా నిమజ్జనానికి బయలుదేరిన బసవ గణేష్ మండపశీ వినాయకుడు

**రేగోడు , తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25,:**



మండల కేంద్రమైన రేగోడు లోని బసవ గణేష్ మండపం వద్ద ప్రతిష్టించిన వినాయకుడు, వినాయక చవితి పండుగ నుండి ఘనంగా పూజలు అందుకొన్న గణనాథుడు శుక్రవారం సాయంత్రం ఘనంగా పూజలు అందుకొని ఆటపాటల తో వినాయకుడు నిమజ్జనానికి బయలు దేరాడు, ఈ కార్యక్రమానికి బసవ మండపం నిర్వాకులు రాచొటి సుభాష్, నిఖిల్ , వివేక్, విశాల్ తో పాటు యువకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# మృతురాలి కుటుంబానికి అండగా సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**-గాజులపల్లి సత్యమ్మ కుటుంబానికి రూ.4 వేల ఆర్థిక సహాయం..**



**తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 25 (కల్వకుర్తి ప్రతినిధి):**

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన గాజులపల్లి సత్యమ్మ మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ముందుకు వచ్చారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పరిస్థితిని తెలుసుకున్న అనంతరం రూ.4 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సమయంలో తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు.మృతురాలి కుటుంబానికి సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయంపై కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాజిత్, నరసింహ, రమేష్, తుల్ల తిరుపతి గౌడ్, బండగల్ల రామస్వామి, బత్తుల లక్ష్మీనారాయణ, ఎండి బషీర్, ఎండి గౌస్, సత్తయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిమజ్జనానికి బయలుదేరిన బసవ గణేష్ మండపశీ వినాయకుడు

రేగోడు , తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25,:

మండల కేంద్రమైన రేగోడు లోని బసవ గణేష్ మండపం వద్ద ప్రతిష్టించిన వినాయకుడు, వినాయక చవితి పండుగ నుండి ఘనంగా పూజలు అందుకొన్న గణనాథుడు శుక్రవారం సాయంత్రం ఘనంగా పూజలు అందుకొని ఆటపాటలతో వినాయకుడు నిమజ్జనానికి బయలుదేరాడు, ఈ కార్యక్రమానికి బసవ మండపం నిర్వాకులు రాచొటి సుభాష్, నిఖిల్ , వివేక్, విశాల్ తో పాటు యువకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి

–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, సెప్టెంబర్,25, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.శుక్రవారం వేములవాడ పట్టణంలో వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో దిశ నిర్దేశం చేశారు..విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకున్న నాయకులు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి జన సమీకరణ చేపట్టాలని, నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా చూడాలని సూచించారు. జన సమీకరణపై మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందని తెలిపారు..సిరిసిల్లలో జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని, తాము ఇచ్చిన మాట ప్రకారం పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

## నిషేధిత డీజే వినియోగంపై కేసు నమోదు



జుక్కల్ ఆర్సీ / సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

గణేష్ నిమజ్జనం సందర్భంగా నిషేధిత డీజేను వినియోగించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మహమ్మద్‌నగర్ మండలం గిర్నితాండాలో గణేష్ నిమజ్జనం సందర్భంగా నిషేధిత డీజేను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. దీంతో గణేష్ మండప నిర్వాహకులతో పాటు డీజే ఆపరేటర్‌పై కేసు నమోదు చేశారు. నిషేధిత డీజేను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివకుమార్ హెచ్చరించారు.

## నేషనల్ యూత్ క్లబ్ వినాయకుడి నిమజ్జనోత్సవం ప్రారంభం



కామారెడ్డి, సెప్టెంబర్ 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయం ఆవరణలోని వినాయక శోభయాత్రను శుక్రవారం సర్పంచ్ ఐరేణి నరసయ్య మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ ఎస్సై ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## సకాలంలో రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలి: జీఎస్ రెడ్డి



మాడ్గులపల్లి,//నల్గొండ//సెప్టెంబర్ 25:(తెలంగాణ పత్రిక):-

రైతులు బ్యాంకు నుంచి పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్పరధర్ రెడ్డి కోరారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం సీత్యాతండ గ్రామ పంచాయతీ లో పలువురు రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘంలో వ్యవసాయ పెట్టుబడి కోసం తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. రైతులు రుణాలను సకాలం లో చెల్లిస్తే మరికొంత మందికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని, రైతుల ప్రయోజనాలు, సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీత్యాతండ సర్పంచ్ రాయూరపు ఉమారాణి వెంకన్న, సహకార సంఘం డైరెక్టర్ బిక్షం, రైతులు వాంకుడోత్ శ్రీను నాయక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్లందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

–మంగపేట ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ ప్రవీణ్ కుమార్

మంగపేట, సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక):



ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 27న (ఆదివారం) జరగనున్న నేపథ్యంలో మంగపేట మండలానికి చెందిన ఫొటో, వీడియో గ్రాఫర్లు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంగపేట ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వడ్లకొండ ప్రవీణ్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమం, హక్కుల సాధన, భవిష్యత్ ప్రయోజనాల కోసం సంఘాన్ని ముందుకు నడిపించే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి సభ్యుడి ఓటు కీలకమన్నారు. ఎన్నికల రోజున మంగపేట మండలం నుంచి ఫొటో, వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధితో పాటు ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారం, సభ్యుల సంక్షేమానికి కృషి చేసే ప్రతినిధులను ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ప్రవీణ్ కుమార్ సూచించారు.

## మహాభోగ్ భండారోకు తండాల వారీగా తరలిరావాలని విజ్ఞప్తి

–బొంరాస్ పేట్ మండలం గోర్ కట్మలో రావాలి: కేతవత్ రమేష్

బొంరాస్ పేట్ – తెలంగాణ పత్రిక:



బొంరాస్‌పేట్ మండలంలోని అన్ని తండాల ప్రజలు ఐక్యతను చాటుతూ తాండూరులో ఈ నెల 27న నిర్వహించనున్న మహాభోగ్ భండారో కార్యక్రమానికి తండాల వారీగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని కేతవత్ రమేశ్ పిలుపునిచ్చారు. సమాజ అభివృ ద్ధికి ఐక్యత ఎంతో ముఖ్యమని, అందరూ ఒకే వేదికపై కలిసికట్టుగా పాల్గొంటే సామాజికంగా మరింత బలోపేతం అవుతామని ఆయన పేర్కొన్నారు. మహాభోగ్ భండారో కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా తండాల మధ్య పరస్పర ఐక్యత, సోదరభావం, ఆత్మీయతను చాటే వేదికగా నిలవాలని రమేశ్ ఆకాంక్షించారు. బొంరాస్‌పేట్ మండలంలోని ప్రతి తండా నుంచి ప్రజలు, యువత, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగినప్పుడే తండాల సమస్యలు, ప్రజల అవసరాలపై సమిష్టిగా స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి సమాజ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కటిగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తండాల వారీగా సమన్వయం చేసుకుని మహాభోగ్ భండారోకు తరలివచ్చి బంజారా సమాజ ఐక్యతను చాటాలని కేతవత్ రమేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్ మండలంలోని అన్ని తండాల ప్రజలు భాగస్వాములు కావాలని, పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అదృష్టాన్ని వరించిన లక్కీ డ్రా.. స్కూటర్ సొంతం చేసుకున్న రాఘవేందర్ రెడ్డి



బొంరాస్ పేట్ – తెలంగాణ పత్రిక:

బొంరాస్ పేట్ భూలక్ష్మి చౌరస్తా వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రాలో తుంకిమెట్ల గ్రామానికి చెందిన పట్లోల్ల రాఘవేందర్ రెడ్డికి మొదటి బహుమతి దక్కింది. లక్కీ డ్రాలో రాఘవేందర్ రెడ్డి పేరును నిర్వాహకులు ఎంపిక చేయడంతో ఆయన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మొదటి బహుమతిగా గెలుచుకున్నారు. లక్కీ డ్రా ప్రక్రియను ఉత్సవ సమితి సభ్యులు నిర్వహించగా, విజేతగా రాఘవేందర్ రెడ్డి పేరు ప్రకటించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ సమితి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

–జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

–జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె, వివిధ శాఖల అధికారులతో కలిసి సమావేశం



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,25, తెలంగాణ పత్రిక.

ఈ నెల 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు రానున్నారని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించను న్నారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్, బందోబస్తు, భద్రతా చర్యలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అత్యాపత్య పోటీలకు దమ్మపేట విద్యార్థుల ఎంపిక




తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 25

దమ్మపేట: మండల పరిధిలోని దమ్మపేట పీఎం శ్రీ పాఠశాల, నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి అత్యాపత్య పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల సిద్ధిపేటలో నిర్వహించిన అండర్-- 14 సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి అత్యాపత్య పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈఅక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి అభినందించారు. ఆయన కార్యాలయంలో విద్యార్థులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాకు మరింత గుర్తింపు తీసుకురావాలని పరంధామరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అత్యాపత్య కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తాటి మల్లేశ్వరరావు, కార్యదర్శి బొబ్బిలి నాగశివాజీ, మాజీ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా డిగ్రీ ఇంగ్లీష్ నోట్స్ విడుదల ఉచిత పంపిణీ

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ లోని వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు మరియు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఘనపూర్ సాగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒకటి మరియు మూడవ సెమిస్టర్ ఇంగ్లీష్ నోట్స్ను ఈరోజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ గారు విడుదల చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో అర్థం చేసుకోవడంతో పాటు పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావాలనే ఉద్దేశంతో ఈ నోట్స్ను సాగర్ గారు రూపొందించడం అభినందనీయమన్నారు ఈ



సందర్భంగా ఇంగ్లీష్ అధ్యాపకులు తలపురి సాగర్ మాట్లాడుతూ డిగ్రీ స్థాయి విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నోట్స్ లో ముఖ్యమైన అంశాలను సరళమైన భాషలో స్పష్టమైన వివరములు మరియు అవసరమైన ఉదాహరణలతో విద్యార్థులకు మరింత సులభంగా అర్థమయ్యే విధంగా రాయడం జరిగిందని తెలిపారు దూర ప్రాంత విద్యార్థులకు ఈ నోట్స్ అవసరమైనచో వాట్సప్ నెంబరు 8885549467 నంబర్కు మెసేజ్ చేస్తే వారికి పిడిఎఫ్ రూపంలో పంపించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి ఆగం రావు ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఏ సి ఓ బండి సంపత్ కుమార్ ఏవో బండి శ్రవణ్ కుమార్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు సాగర్ చేస్తున్న విద్యా సేవలను అభినందించారు

## రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పరిశీలన

-అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనలు.



వేములవాడ, సెప్టెంబర్,25, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ, ఆలయ అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తి చేసేందుకు కావలసిన సిబ్బందిని నియమించి పూర్తి చేయించాలని సూచించారు. ఈ పరిశీలనలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఈఈ ఆర్ అండ్ బీ భీమ్లా నాయక్, ఆలయ ఈఈ రాజేష్, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత డీజే వినియోగంపై కేసు నమోదు

-గణేష్ మండప నిర్వాహకులు, డీజే ఆపరేటర్పై కేసు నమోదు

కామారెడ్డి, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గణేష్ నిమజ్జనం సందర్భంగా నిషేధిత డీజేను వినియోగించిన ఘటనపై కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మహమ్మద్నగర్ మండలం గిర్నితాండాలో పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు చేసి వినియోగించిన గణేష్ మండప నిర్వాహకులతో పాటు డీజే ఆపరేటర్పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా నిషేధిత డీజేను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వం, పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమతులు లేకుండా డీజేలు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ చర్యలను ఏఎస్ఐ నరసయ్య ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.

## రెడ్‌క్రాస్ డైరెక్టర్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరించాలి: సొసైటీ మాజీ డైరెక్టర్ బియ్యంకార్ శ్రీనివాస్

అనర్హుడిగా ప్రకటించాలని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు.



సిరిసిల్ల: జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికల్లో డాక్టర్ గూడూరి రవీందర్ దాఖలు చేసిన నామినేషన్‌ను తిరస్కరించి, ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ రెడ్‌క్రాస్ సొసైటీ మాజీ డైరెక్టర్ బియ్యంకార్ శ్రీనివాస్ శుక్రవారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. రవీందర్ ప్రస్తుతం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నందున, సిరిసిల్ల రెడ్‌క్రాస్ సొసైటీలో సేవలందించేందుకు నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల అనుమతి అవసరమా, అనే అంశాన్ని పరిశీలించాలని ఫిర్యాదులో కోరారు. హుజూరాబాద్ నుంచి సిరిసిల్లకు తరచూ రాకపోకలు సాగిస్తూ రెడ్‌క్రాస్ సేవలకు సమయం కేటాయించడం సాధ్యమవుతుందా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గతంలో సిరిసిల్లలో విధులు నిర్వహించిన సమయంలో పలు వివాదాలు చోటుచేసుకున్నాయని, ప్రస్తుతం విధులకు సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు ఉన్నాయని శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, సిరిసిల్లలోని సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రుల హాజరు రికార్డులతో పాటు నిబంధనలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఇతర అధికారిక ఆధారాలను పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించాలని ఎన్నికల అధికారులను కోరారు. రెడ్‌క్రాస్ ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి అర్హత, విధులు నిర్వహించే సామర్థ్యం, అవసరమైన అనుమతులు తదితర అంశాలను పరిశీలించి, నామినేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీనివాస్ వెంట రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు మహమ్మద్ వహీద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన కరాటే వేణుకు మంత్రి పొంగులేటి అభినందనలు

తెలంగాణ పత్రిక హైదరాబాద్

క్రీడా రంగంలో ఖమ్మం ఖ్యాతిని పెంచుతున్న వేణు సేవలు అభినందనీయం, మంత్రి పొంగులేటి. ఖమ్మం,25 సెప్టెంబర్ ఖమ్మం పట్టణానికి చెందిన సుమన్ షూటర్స్ అకాడమీ ఇండియా ఉపాధ్యక్షులు, కరాటే క్రీడాకారుడు కరాటే వేణు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఏప్రిల్ 26న నిర్వహించిన, ప్రతిష్టాత్మక కరాటే కార్యక్రమంలో సుమారు 2,000 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా నిర్వహించిన, ఈ కార్యక్రమంలో ఖమ్మం నుంచి పాల్గొన్న కరాటే వేణు తన ప్రతిభను చాటుకుని గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామిగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కరాటే వంటి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని, కరాటే వేణు సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంపొందిస్తూ, మరింత మంది క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేణు చేస్తున్న కృషి అభినందనీయమని



పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భారీ సంఖ్యలో కరాటే క్రీడాకారులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం క్రీడా రంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఖమ్మం నుంచి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించిన కరాటే వేణును పలువురు క్రీడాభిమానులు అభినందించారు. క్రీడా రంగంలో ఖమ్మం ఖ్యాతిని మరింత పెంచేలా కరాటే వేణు చేస్తున్న కృషి అభినందనీయమని ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, దుర్గాబాయి, వట్టికొమ్మ శ్రీనివాసరెడ్డి, మందడపు నాగేశ్వరరావు, మొగిలిచర్ల సైదులు, కొప్పెర ఉపేందర్, విఘ్నే, ప్రసాద్ ఎయిర్టెల్ నరసరావు తదితరులు పేర్కొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, కరాటే వేణు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు



కామారెడ్డి ,సెప్టెంబర్ 25 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గగాంధారి మండలంలో శుక్రవారం ఆయిల్‌పామ్ గెలల కోత కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన రైతు శానం భాస్కర్ నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తున్నారు. ఆయన ఆయిల్‌పామ్ తోటలో గెలల కోత కార్యక్రమాన్ని నిర్వహించారు.దఈ సందర్భంగా రైతు శానం భాస్కర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు తన నాలుగు ఎకరాల ఆయిల్‌పామ్ తోట నుంచి సుమారు 14 టన్నుల దిగుబడి పొందినట్లు తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందుతున్నానని, ఇతర పంటలతో పోలిస్తే తక్కువ శ్రమతో, తక్కువ నీటి వినియోగంతో ఈ పంటను సాగు చేయవచ్చని తెలిపారు. అలాగే, ఆయిల్‌పామ్ గెలలను సంబంధిత కంపెనీ కొనుగోలు చేస్తుండటంతో మార్కెటింగ్ విషయంలో రైతులకు భరోసా ఉంటుందని, అందువల్ల మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జ్యోతి, మండల ఉద్యాన శాఖ అధికారి సుమన్, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ చంద్రబాబు, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, క్లస్టర్ మేనేజర్ సాయికుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు రవీందర్, ప్రదీప్తో పాటు ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు



కామారెడ్డి ,సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కార్యాలయంలో అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించారు.

## ప్రగతినగర్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25:

2వ డివిజన్‌లోని శ్రీ మహాగణపతి దేవాలయం వద్ద నిర్వహిస్తున్న శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ మహాగణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, కాలనీ ప్రజలు హన్మంత్‌రెడ్డికి స్వాగతం పలికారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, శాంతి, సమృద్ధి నెలకొనాలని గణపతి స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ డివిజన్ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వరరెడ్డి, బహదూర్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్, ఆంజనేయవర్మ, వేణు, ఖయ్యూమ్, ఆలేటి శ్రీనివాస్, కాళిదాస్, రాములునాయక్, సురేందర్‌యాదవ్, సుబ్బు, మద్ది నారాయణరెడ్డి, మేడ శ్రీనివాసరావు, హరీష్, రాజ్‌రెడ్డి, సాంబశివరావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. శ్రీ మహాగణపతి ఉత్సవ సమితి సభ్యులు, కాలనీ ప్రతినిధులు దివాకర్, డి. శ్రీనివాసరావు, గణపతిరావు, సాయిగౌడ్, వెంకటేష్, శ్రీకాంత్‌పటేల్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రమేష్, మురళి, ప్రతాప్, రాంపుల్లారెడ్డి, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆహార భద్రత స్మార్ట్ కార్డుల పంపిణీ

బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక : మండల కేంద్రంలోని



గట్టెగాని తండా గ్రామపంచాయతీలో శుక్రవారం నూతన ఆహార భద్రత స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హీరీబాయి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి, రేషన్ డీలర్, గ్రామపెద్దల సమక్షంలో అర్హులైన కుటుంబాలకు కార్డులను పంపిణీ చేశారు. నూతన కార్డులు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


## బల్దియా ఉద్యోగి కిషన్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 కరీంనగర్ ప్రతినిధి:

కరీంనగర్ నగరపాలక సంస్థ నీటిశుద్ధీకరణ కేంద్రంలో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి రావుల్కర్ కిషన్ గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన అకాల మరణం పట్ల కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు కిషన్ భౌతికకాయాన్ని సందర్శించిన మేయర్ కొలగాని శ్రీనివాస్, ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేటర్ కిషన్ మరణం నగరపాలక సంస్థ కు తీరనిలోటన్నారు. నీటి శుద్ధీకరణ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారని గుర్తు చేశారు. కిషన్ కుటుంబానికి నగరపాలక సంస్థ అండగా ఉంటూ అన్ని విధాల వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర

**-భక్తుల సందడి.. యువత ఆటపాటలతో కోలాహలం**



తెలంగాణ పత్రిక , సెప్టెంబర్ 25 కామారెడ్డి ప్రతినిధి:

రాజంపేట మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా 12 రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన శోభాయాత్రను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. భాజాభజంత్రీల నడుమ గణపతి నామ స్మరణలు చేస్తూ భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత ఆటపాటలు, నృత్యాలతో సందడి చేయగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలతో శోభాయాత్ర ప్రారంభం రాజంపేటలో ఏకదంత ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుడికి గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పటిష్ట పోలీసు బందోబస్తు నిమజ్జన శోభాయాత్రను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భారీగా పోలీసు బలగాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై భువనేశ్వర్ రావు తెలిపారు. శోభాయాత్ర శనివారం సాయంత్రం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగేందుకు సహకరించాలని కోరారు.

## సిద్దిపేట జిల్లాలో ఉద్రిక్తత

**-కుక్క దాడిలో తొమ్మిది మందికి తీవ్ర గాయాలు**

సిద్దిపేట:తెలంగాణ పత్రిక , సెప్టెంబర్, 25,




సిద్దిపేట జిల్లా పాన్?గాల్‌లో గురువారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వినాయక నిమజ్జన వేడుకలను వీక్షిస్తున్న స్థానికులపై ఒక పిచ్చి కుక్క అకస్మాత్తుగా దాడికి పాల్పడింది. గ్రామంలో విచ్చలవిడిగా సంచరిస్తూ, నిమజ్జనం జరిగే ప్రాంతంలో గుమిగూడిన ప్రజలపై ఈ దాడి జరగడంతో తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల తరలింపు స్థానికులు వెంటనే అప్రమత్తమై గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలి ంచారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తి బాధితులలో వెంకటేష్ అనే వ్యక్తి ముక్కుపై తీవ్ర గాయం కావడంతో, వైద్యులు ఆయనను ఆసుపత్రిలో చేర్చుకుని ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో నిమజ్జన వేడు కల్లో పాల్గొన్న స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధికుక్కల బెడదను నివారించాలని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు, స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను మార్చే సిరిసిల్ల మహా సంగ్రామం

**-కేటీఆర్ అడ్డాలో రేవంత్ మాస్టర్ ప్లాన్ ఏమయి ఉంటుంది.!**

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్




ఈ నెల 30న భారీ బహిరంగ సభ నిండు శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ ఇప్పుడు తెలంగాణ రాజకీయ చిత్రపటాన్ని మార్చబోతోంది. సిరిసిల్ల గడ్డపై మూడు రంగుల జెండా ఎగరవేసి తీరుతాం అని స్పష్టం చేసిన సీఎం ప్రకటనను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో ఈ నెల 30న కాంగ్రెస్ పార్టీ నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభ సాధారణ రాజకీయ సభ కాదు. ఇది తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను మార్చే సిరిసిల్ల మహా సంగ్రామం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సభకు కాంగ్రెస్ శ్రేణుల భారీ ఏర్పాట్లు ఈ మహా సభ కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాత్రింబవళ్లు శ్రమిస్తూ భారీ వేదికలను సిద్ధం చేస్తున్నారు. పార్టీ శ్రేణులు జన సమీకరణలో నిమగ్నమవ్వగా, సభకు ఎలాంటి అంతరాయం కలగకుండా శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. సిరిసిల్ల ప్రధాన వీధులన్నీ ఇప్పటికే కాంగ్రెస్ జెండాలు, ఫ్లెక్సీలతో మువ్వన్నెల మయంగా మారుతున్నాయి. తెరవెనుక రాజకీయ వ్యూహం ఈ సభ కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ చర్చకు తెరలేపబోతోంది. మొదటిది, ప్రత్యర్థి సొంత నియోజకవర్గంలోనే నేరుగా సభ నిర్వహించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడం కాంగ్రెస్ ముఖ్య వ్యూహం. రెండోది, సిరిసిల్ల చేనేత రంగానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్తు ప్రణాళికలను నేరుగా ప్రజలకు వివరించడం. మూడోది, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ బలాన్ని చాటుతూ, బలమైన సందేశాన్ని రాష్ట్రవ్యాప్తంగా పంపడం. ఈ నెల 30న చారిత్రాత్మక ఘట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో సిరిసిల్ల రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. ఈ సభ ద్వారా రేవంత్ రెడ్డి ఎలాంటి కీలక ప్రకటనలు చేస్తారో, రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయాల్లో ఎలాంటి మార్పులు రాబోతున్నాయో తెలియాలంటే ఈ నెల 30 వరకు వేచి చూడాల్సిందే.

# పెరిగిపోతున్న జర్నలిస్టుల మరణాలు

**-వృత్తిపరమైన ఒత్తిడులే కారణం**
**-జర్నలిస్టుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయించాలి**

తెలంగాణ పత్రిక కరీంనగర్




వారి సంక్షేమం దిశగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలి రామగుండం, అంతర్గాం ప్రెస్ క్లబ్ ల ప్రారంభోత్సవంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని, ఫలితంగా ఆకస్మిక మరణాలకు గురవుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా రామగుండం, అంతర్గాం ప్రెస్ క్లబ్ లను ఆయన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతులను ప్రభుత్వం పరిశీలించి, వారి సంక్షేమానికి సంబంధించిన చర్యలు సత్వరం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయ వృత్తిలో పెరిగిన పోటీ తత్వం, యాజమాన్యాల ఒత్తిళ్లు జర్నలిస్టు వృత్తిని కత్తిమీద సాములా మార్చి వేశాయని అన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్న జర్నలిస్టులు యాజమాన్యాల నుండి వేతనాలు లేక, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక వెట్టి చాకిరి వ్యవస్థలో మగ్గిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో పత్రికా రంగం, ఆ రంగంపై ఆధారపడి పనిచేస్తున్న జర్నలిస్టుల స్థితిగతులపై ప్రభుత్వం అధ్యయనం చేయించాలని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ పట్టణ, ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల్లో నూటికి 90 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడంతో వారి సంక్షేమం కోసం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా విధానాలు మారుతుండడంతో, జర్నలిస్టులకు సంబంధించి నివేషణ స్థలాల జీవోలు, జీవిత బీమాకు సంబంధించిన ఉత్తర్వులు ఊసుకు లేకుండా పోతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం కేవలం అక్రిడికేషన్లు జారీ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు నిర్దిష్ట పద్ధతిలో సాగేందుకు వీలుగా చట్టం తీసుకురావాలని కోరారు. మాంచెసస్టర్ ఆఫ్ ఇండియాగా పిలవబడుతున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా అనుబంధంగా రామగుండం, అంతర్గాం ప్రాంతాలలో డబ్ల్యూజేఐ అనుబంధంగా ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు స్థానిక పాత్రికేయులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దీనికోసం విశేషంగా కృషి చేసిన పంజాల రాధాస్వామి గౌడ్ ను ఆయన అభినందించారు. త్వరలో గోదావరిఖని కేంద్రంలోనూ డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నిరంతరం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. సభ్యుల సంఖ్యను ప్రామాణికంగా చూపి, తమ సొంత ప్రయోజనాలను చక్కన పెట్టుకునే నాయకత్వాలకు భిన్నంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందని తెలిపారు. తమ హక్కుల సాధన కోసం, రాష్ట్రంలోని జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు రావాల్సిన తరుణం ఏర్పడిందని అన్నారు. అంతర్గాం, రామగుండం ప్రెస్ క్లబ్ ల అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం సర్పంచి ఆంబోతు రవికుమార్, గోలివాడ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి పూదరి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం కిరణ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, గౌడ సంఘం నాయకులు సింగం సత్తయ్య గౌడ్, బందారపు బుగ్గరాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లింగ మూర్తి, ఆవుల గోపాల్ యాదవ్, గౌస్ పాషా, గౌస్ బాబా, అప్పాసి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు కాంపల్లి మల్లికార్జునస్వామి, దాసరి విష్ణు కుమార్, పల్లికొండ మధుకర్, తగురం కరుణాకర్, ఆరెపల్లి క్రాంతి కిరణ్, పూసాల రవి, కంది నాగరాజు, తూండ్ల శ్రీనివాస్ పటేల్, నగునూరి రాజయ్య గౌడ్, గౌడ సతీష్ కుమార్, కాసర్ల శంకర్, నంది సంతోష్ లు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**- మూడవ డివిజన్ విద్యారణ్యపురి, వల్లంపహాడులో 49 లక్షలతో సీసీ రోడ నిర్మాణానికి భూమీ పూజ.**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 25 కరీంనగర్ ప్రతినిధి :



కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా పాలకవర్గం ప్రధాన లక్ష్యం అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా శుక్రవారం 3 వ డివి జన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ సాధినేణి లావణ్యతో కలిసి రెండు చోట్ల రూ. 49. 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. డివి జన్ లోని విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 1 లో యూ ఐడిఎఫ్ కు చెందిన 31. 40 లక్షల నిధులతో సీసీ రోడ్డు అభివృద్ధికి భూమీ పూజ చేశారు. అనంతరం వల్లంపహాడులో నగరపాలక సంస్థ కు చెందిన 17. 80 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. సంబంధిత పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికా రులు, కాంట్రాక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ లో విలీనమైన గ్రామాల డివిజన్లను ప్రాధా న్యతగా తీస్కోని డివిజన్ల ప్రజలకు మౌలిక సదుపా యాలు కల్పిస్తామన్నారు. మా పాలకవర్గం లో అన్ని డివిజన్లలో స్థానిక ప్రజలకు వసతి సౌకర్యాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచ డమే ధ్యేయం అన్నారు. ప్రతి డివిజన్ ను మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విషయం రాజీ పడేది లేదన్నారు. ప్రారంబించిన ప్రతి అభివృద్ధి పనిని నిర్దేశిత గడువులోగా నాణ్యత ప్రమాణాలతో వేగవం తంగా పూర్తి చేసేలా అధికారులు కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా చేపట్టిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా అధికారులు చర్యలు తీస్కో వాలన్నారు. పనులు జరిగే సమయంలో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకూడదని కాం ట్రాక్టర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది. డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.